



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 1-5-2025 పేజీలు: 16




# చందనోత్సవంలో దారుణం

## గోడ కూలి ఏడుగురు మృతి



- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణం
- అధికారుల నిర్లక్ష్యం
- ఏర్పాట్లు అధ్వానం

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

తిరుపతిలో ఘటన మరువక ముందే విశాఖలోని శ్రీ సింహాద్రినాధుని చందనోత్సవంలో మరో అపశృతి చోటు చేసుకుంది సింహాచల క్షేత్రంలో చందనోత్సవం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొండమీద బస్టాండ్ నుంచి కొండమీద వరకు క్యూ లైన్ ఏర్పాటు చేశారు. రాత్రి 11 గంటల నుంచి భక్తులు నరసింహుని నిజరూపం దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున రెండు నుంచి మూడు గంటల మధ్య, ఉరుములు, ఈదురు గాలులు, పిడుగులుతో కూడిన భారీ వర్షం కురిసింది దీంతో భక్తులు ఆందోళనకు గురయ్యారు. పక్కనే ఉన్న పెద్ద ప్రహరీ గోడ క్యూ లైన్ లో ఉన్న భక్తుల పడింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు వెంటనే రంగంలోకి దిగి క్షతగాత్రులను క్యూలైన్‌ల నుంచి బయటకు తీసుకువచ్చారు అప్పటి ఏడుగురు చనిపోయినట్టు. ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం గుర్తించింది. క్యూలైన్ సమీపంలో ఏర్పాటు చేసిన వైద్య సహాయ బృందాలు దగ్గరికి గాయపడిన వారిని తీసుకు వెళ్లారు.

ఈ ఘటనలో మరణించిన ఏడుగురిని కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటన జరిగిందన్న సమాచారాన్ని అందుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఇది ఇలా ఉండగా సింహాచలం ఘటనపై ప్రధాని మోదీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, పలువురు ప్రజా ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

అలాగే మృతుల కుటుంబాలలో ఒక్కొకరు చొప్పున ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వనున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జిల్లా మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఘటన స్థలానికి చేరుకుని ఉదయం నుంచి సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. సింహాచలం దుర్ఘటనలో మరణించిన వారిని కేజిహెచ్ కు తరలించారు. బుధవారం సాయంత్రం వరకు పోస్టుమార్టం జరగకపోవడంతో మృతుల బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### సింహాచలం ఘటనలో దంపతుల దుర్మరణం

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)



ఇదిలా ఉండగా సింహాద్రి నాథుని దర్శించుకునేందుకు మధుర వాడ చంద్రంపాలెం నుంచి వచ్చిన భార్యాభర్తలు మృత్యువాత పడ్డారు వీరిని పిళ్లా ఉమామహే శ్వరరావు (30),భార్య శైలజ (26)గా అధి కారులు గుర్తించారు. అదే విధంగా పాత అడవి వరంకు చెందిన ఎడ్ల వెంకట్రావు(45), పతి దుర్గా స్వామి నాయుడు(33), పైల వెంకట రత్నం(50) గుజ్జారి మహాలక్ష్మి(55), కుంపట్ల మణికంఠ(28) అంబాజీపేట కాగా ఉమామహేశ్వర రావు, శైలజ హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేస్తూ వర్క్ ఫ్రమ్ హెూం చేస్తున్నారు. వీరికి మూడు వేల కిందటే వివాహం జరిగింది. అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఉమామహేశ్వరరావు, శైలజ ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా (తరువాయి 2వ పేజీలో)

## ఆరోపణలు చేయడం చంద్రబాబుకు అలవాటే

### వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల జరిగిన సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన పూర్తిగా తప్పుడు ప్రచారాల మీదే ఆధారపడింది. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తేలికపాటి మాటలతో తక్కువ చేయాలని చూసిన చంద్రబాబు, నిజాలను పూర్తిగా మర్చిపోయారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మత్స్యకారుల సంక్షేమం కోసం ఎన్నో అప్రతిహ పథకాలు తీసుకువచ్చిన (తరువాయి 2వ పేజీలో)

### సింహాచలం దుర్ఘటనపై ధర్మాన విచారం

నరసన్నపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : విశాఖపట్నం సింహాచలంలో జరిగిన మానవీయ విషాద ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అమాయక ప్రజలు చనిపోవడం, గాయపడిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇలాంటి వరుస దురదృష్ట ఘటనలు చోటు చేసుకోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని అభివర్ణించారు.

## సింహాచలంలో ఏం జరిగిదంటే..

- నాణ్యత లోపమే ఈ ఘోరానికి కారణం
- బయటపడిన అధికారుల, కాంట్రాక్టర్ల వైఫల్యం
- కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్
- ఈవోని సస్పెండ్ చేయమంటున్న భక్తులు

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

సింహాచలంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘటనలో గోడ కట్టిన కాంట్రాక్టర్ వైఫల్యాలు బహిర్గతమయ్యాయి. అదే విధంగా గోడ నాణ్యతను పరిశీలించకుండా వదిలేసిన అధికారులను సస్పెండ్ చేయాలంటూ భక్తులు డిమాండ్ చేస్తున్నారు. అసలు కొండపై ఉన్న దుకాణాలను ఎవరు తొలగించమన్నారు? ఎందుకు తొలగించారు అన్న సమాచారం అధికారులు బహిర్గతం చేయలేకపోతున్నారు. సుమారు 10 రోజుల కిందట ఈ గోడను నిర్మించారు నిర్మాణ సమయంలోనే కాంట్రాక్టర్ పూర్తిగా విఫలం చెందాడన్నది స్పష్టం అవుతుంది. బుధవారం తెల్లవారుజామున రెండు గంటల 30 నిమిషాల నుంచి, మూడు గంటల 15



నిమిషాల వరకు క్లౌడ్ ప్యాచ్ అయింది. క్లౌడ్ ప్యాచ్ అంటే తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురవడం అన్నమాట. భారీ వర్షానికి ఎగువ ప్రాంతం నుంచి మీరు పెద్ద ఎత్తున కొత్తగా నిర్మించిన ఈ గోడ దగ్గరకు చేరుకుంది. గోడ నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో కొద్ది నిమిషాల్లోనే ఈ గోడ పక్కనే ఉన్న క్యూ లైన్ మీద పడింది. దాంతో భక్తులు ఉరుకులు పరుగులు పెట్టారు. ఇదే సమయంలో క్యూలైన్లు భక్తుల మీద పడ్డాయి, అదే సమయంలో క్యూ లైన్ కు ఉన్న గ్రిల్స్ లో భక్తులు చిక్కుకున్నారు వారు తేరుకునే లోపల పెద్దగా నీరు వచ్చి క్యూలైన్లు ముంచేసింది. దీంతో ఏడుగురు భక్తులు అక్కడికక్కడే మరణించారు. నిర్మించినప్పుడు కాంట్రాక్టర్ గోడ దగ్గర బీమ్ వేయకపోవడం వల్ల గోడ దగ్గర ఉన్న పిల్లర్స్ క్యూ లైన్ ల మీద పడటంతో పలువురు భక్తులు క్షతగాత్రులయ్యారు మరణించారు.

### మృతి చెందిన కుటుంబీకులను

# పరామర్శించిన మేయర్ పీలా



**విశాఖపట్నం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** సింహాచలం చందనోత్సవం లో క్యూ లైన్ లో ఉన్న వారిపై గోడ కూలి మృతి చెందిన 07 మందిని కేజీహెచ్ మార్చురీలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు సిపిఎం ఫోర్ లీడర్ గంగారాం తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మృతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ మృతి చెందడానికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబీకులను మేయర్ పరామర్శించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంఘటన జరిగిన వెంటనే స్పందించి మంత్రులను, శాసనసభ్యులను, అధికారులను అప్రమతం చేసి సంఘటనా స్థలానికి పంపించారని తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకున్నామని, ముఖ్యమంత్రి స్పందించి చనిపోయిన వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం తో పాటు ఎక్స్ గ్రేషియా ప్రకటించారని తెలిపారు. సంఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపేందుకు కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు యధావిధిగా కొనసాగుతున్నాయని మేయర్ తెలిపారు. కొంతమంది నాయకులు కూటమి ప్రభుత్వపై విమర్శలు చేస్తున్నారని ఇది విమర్శలకు సమయం కాదని అందరూ కలిసి మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉండాలన్నారు.

## మహిళలకు కూటమి ప్రభుత్వం అండ: ఎమ్మెల్యే విజయచంద్ర




**పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** మహిళలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి ద్వారా కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం పార్వతీపురంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందగలిగితే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్క దిద్దుకోవచ్చని అన్నారు. ఆ దిశగా మీకు ఈ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఇటువంటి శిక్షణలో రాణించి ఆర్థికంగా బలోపేతమై ఇంటికి మహిళలే మహారాణులు అన్న పేరును మీరంతా తీసుకురావాలన్నారు. మీరు మీ భర్తల ఆదాయంపై ఆధారపడకుండా మీరు కూడా ఒక ఆదాయాన్ని తీసుకొచ్చి భర్త ఆదాయానికి తోడుగా నిలవాలన్న ఉద్దేశంతో ఇటువంటి శిక్షణను మీరంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణలో ఎంత ప్రావీణ్యత పొందుతే అంతా ఆదాయం పొందవచ్చని అన్నారు. ఒకే డిజైన్ కుట్టడానికి పరిమితం కాకుండా వివిధ రకాల మోడల్స్ దుస్తులు కుట్టగలిగితే చాలా ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చని, తద్వారా తమ కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడొచ్చు అన్నారు. మీరంతా ఈ శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్, కౌన్సిల్ సభ్యులు బడే గౌరునాయుడు, టి వెంకటరావు, టిడిపి సీనియర్ నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, భాను దేవిచంద్రమౌళి, అక్కెన శివ, డాక్టర్ గరిమెళ్ళ భానుప్రసాద్, కోలా మధుసూదన రావు, రౌతు వేణుగోపాల్ నాయుడు, పాలకొండ రాజశేఖర్, సారిక గణేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, శిక్షణా కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# భక్తులు మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.3 లక్షల సాయం

### ఉన్నతాధికారులు, మంత్రులతో సీఎం టెలికాన్ఫరెన్స్



**అమరావతి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు, గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు భయాందోళనలు చెందకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పట్టణం నుంచి ప్రజానికం, పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి....సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## సింహాచలం ఘటనలో దంపతుల దుర్మరణం

హైదరాబాద్‌లోని వేర్వేరు సంస్థల్లో పనిచేస్తున్నారు. వీరికి మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామివారి దర్శనం కోసం తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో వీరు వేచి ఉన్నారు. అదే సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్థాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ దురదృష్టకర సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## ఆరోపణలు చేయడం చంద్రబాబుకు అలవాటే

వాస్తవాన్ని ఆయన గానీ, ఆయన పార్టీ నాయకులుగానీ గుర్తించలేదు. భావనపాడు పోర్ట్ విషయంలో కూడా చంద్రబాబు చేస్తున్న ప్రచారం అర్థరహితం. పోర్ట్‌కు భూముల సేకరణ, పునరావాస పనులు, మూల సదుపాయాల అభివృద్ధి అన్నీ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జరిగాయి. మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ, మత్స్యకార భరోసా, భీమా ఇతర అభివృద్ధి సహా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చింది జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వమే.గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయటానికి ముందు, తమ 14 ఏళ్ల పాలనలో ప్రజల కోసం ఏమి చేసారో చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలి. హామీలతో బురద జల్లడం కాదు, ప్రజలకు అభివృద్ధి కనపడాలి. నోటికి వచ్చినన్ని హామీలు అడ్డగోలుగా ఇచ్చి ఇప్పుడు మాటలు మార్చడం చంద్రబాబుకి వెన్నతో పెట్టిన విద్య. చంద్రబాబు నాయుడు పర్యటన మొత్తం అసత్య ప్రచారాలకు, రాజకీయ నాటకాలకు, సినిమా సెట్టింగుల వేదికగా మారిన తీరు ప్రజలెప్పుడో అర్థం చేసుకున్నారు. ప్రజలు విశ్వసించేది అభివృద్ధి, సంక్షేమాన్ని చూపిన నాయకత్వాన్ని, కానీ బుకాయిలను కాదు! పదవుల్లోకి వెళ్లిన దగ్గరినుంచి మంత్రులుగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చం నాయుడు జిల్లాకు చిరస్థాయిగా మిగిలిపోయే ఒక్క అభివృద్ధి పథకం తీసుకువచ్చారా? వలసలు నిలిపేలా ఏమైనా చేశార? వారి ప్రభుత్వం కాలంలోనే మూలపేట పోర్ట్ పనులు ప్రారంభించడంలో విఫలమైన వారే ఇప్పుడు భావనపాడు పోర్టు పేరుతో గొప్పలు చెప్పడం విపరీతమైన వైఖరిని సూచిస్తోంది. మేము ఎంతో బాధ్యతగా భోగాపురం ఎయిర్పోర్ట్ను పట్టాల పైకి ఎక్కించి స్పీడ్ పెంచితే.. ఆ స్పీడుని మీరు మీ ఖాతాలో వేసుకోవడానికి చూస్తే ఎలా? కిడ్నీ బాధితులు విస్తారంగా ఉన్న జిల్లాలో పరిశోధన కేంద్రం పెట్టాలనే ఆలోచన మీ ప్రభుత్వానికి రాలేదా? వంశధార ప్రాజెక్టుల గురించి ఒక్క మాటా మాట్లాడే ధైర్యం లేదా? ప్రజలకు ప్రయోజనం కలిగించే అభివృద్ధి విషయాల్లో నోరు మూసుకుని, రాజకీయ విమర్శలకే పరిమితమవ్వడం తగదని ధర్మాన కృష్ణదాస్ అన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్యశాఖ ఎన్ హెచ్ ఎం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా ప్రజారోగ్య వ్యవస్థలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న మా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను మీరే పరిష్కరించాలని ఏపీఎంసీఏ నాయకులు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మాట్లాడుతూ 2019 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో గల ఆరోగ్య ఉప కేంద్రాల్లో బిఎస్సి నర్సింగ్ పట్టభద్రులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని, అప్పటినుంచి ఆరోగ్య వ్యవస్థను బలపరుస్తూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. నేటికి ఆరేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ఇంతవరకు మాకు ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత కల్పించలేదన్నారు. గత ఏడు నెలలుగా మాకు జీతభత్యాలు, క్లినిక్ అద్దెలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకునే విధంగా మీరు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే విజయచంద్ర సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇవ్వడంతో వాళ్లంతా ఆనందం వ్యక్తం చేశారు.




## స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు భూమిపూజ



దేవరాపల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : మండలంలోని ఏ. కొత్తపల్లి స్మశాన వాటికలో 15వ ఆర్థిక సంఘం నిధులతో శవ దహన వాటిక, ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జడ్పీటీసి కర్రి సత్యం బుధవారం భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఉప సర్పంచ్ పండూరి సరువు నాయుడు, పంచాయతీ వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. పనులు శరవేగంగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ తెలిపారు.

## టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక



మునగపాక మే 1 మేజర్ న్యూస్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికలు సజావుగా సాగుతున్నాయి, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షునిగా దాడి శివ, కార్యదర్శిగా కాండ్రేగుల భాగ్యరాజు, మూలపేటలో పెంటకోట మహేశ్వరరావు, కొలుసు వెంకట అప్పారావు, తోటాడ పొ లమరశెట్టి మురళీకృష్ణ,ఆళ్ళ సాంబశివరావు, టి సరస పల్లి బీసెట్టి గణేశ్వరరావు, పంటి బోయిన రమణ, ఉమ్మలాడలో మొల్లేటి నారాయణరావు, ఆడారి నూక నాయుడు లను గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులుగా, మిగతా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కమిటీ సభ్యులు ప్రమాణం చేయించారు, నూతన కమిటీలను బీమరశెట్టి శ్రీనివాసరావు, ఆడారి మంజు, దొడ్డి శ్రీనివాసరావు, పెంటకోట విజయ్, మల్ల వరహా నర్సింగరావు, సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి అప్పలరాజు,ఆడారి ఆనందసన్యాసినాయుడు, గోసాల గోవింద, పోలమర శెట్టి మురళి నూకాలయ్య తదితరులు అభినందించారు

## సింహాచలం దుర్ఘటనపై
## తీవ్ర్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్పీకర్.

**బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.**
**స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.**



నర్సీపట్నం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: విశాఖపట్నం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం సింహాచలంలోని 300రూపాయలు క్యూ లైన్ లో జరిగిన దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం కురిసిన భారీ వర్షానికి గోడకూలి 8 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం మరి కొంతమందికి గాయాలు అవ్వడం అత్యంత దురదృష్టకరం. బాధాకరమైన విషయమనిమృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని స్పీకర్ వెల్లడించారు..గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# అదానీ హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం మాకొద్దు..!

**- ప్రభుత్వ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి- దేవరాపల్లిలో గిరిజనులు ఆందోళన**



దేవరాపల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : చింతలపూడి - మారిక గ్రామాల మధ్యలో అదానీ హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. మండలంలోని చింతల పూడి పంచాయతీలో బుధవారం పర్యటించిన ఆయన సమ్మెదలో గిరిజనులతో కలిసి అందోళన చేశారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి వెంకన్న మాట్లాడారు. పవన్ కల్యాణ్ అడవి బాటపట్టడం అంటే అడవులను తాకట్టు పెట్టడం కాదన్నారు. గిరిజనులు బ్రతుకులు నాశనం చేయడానికి అడవి బాట పట్టి నట్లు గిరిజనులకు అర్థమో తుందని తెలిపారు. చింతలపూడి పంచాయతీలో శారదా నదిపై ప్రాజెక్టులు నిర్మించి దాని ద్వారా పంపింగ్ చేసి వేపాడ మండలం కరక వలస పంచాయతీ శివారు మారికలో 30 సర్వే నెంబర్ లో 213 ఎకరాలు భూమి తీసుకోని హైడ్రోపవర్ పవర్ ప్లాంట్లు నిర్మాణం చేయాలని నిర్ణయాన్ని గిరిజనులు పూర్తిగా వ్యతిరేక ిస్తున్నారని తెలిపారు. గిరిజనులు అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఎటువంటి పనులు చేపట్టాలని చూసిన తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ ప్రాంతం లోని హైడ్రోపవర్ ప్లాంట్లు పెట్టొద్దని గత కోంత కాలంగా గిరిజనులు అందోళన చేస్తుంటే మరో పక్కన అనుమతులు ఇవ్వడానికి రహస్యం సర్వేలు చేసి, ఇప్పుడు అడ్డగోలుగా అనుమతి ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు..? అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం చేత గాని ప్రభుత్వం దట్టమైన అటవీ ప్రాంతాన్ని అదానికి ఎలా కట్ట బెడుతున్నారని ప్రశ్నించారు. అదాని కన్ను రైవాడ ప్రాజెక్టుపై పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత కీలకమైన జీవ నదులలో శారదా నది ఓక్కటని తెలిపారు. శారదా నది కీలకమైన జీవనదిగా ఉండడంతోఅదాని కంపెనీ హైడ్రోపవర్ ప్లాంట్లులకు ఎంచుకున్నారని తెలిపారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చకచకా అను మతులు ఇచ్చేస్తున్నాయని తెలిపారు. దీంతో అదాని చేతు ల్లోకి రైవాడ ప్రాజెక్టు పూర్తిగా వెళ్ళి పోతుందని తెలిపారు. దీని వలన ఆయకట్టు రైతులు బుగ్గి పాలు అయ్యి, భూములు బీడు బారి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు చుట్టు ఉన్న గిరిజనుల బ్రతుకులకు పూర్తిగా నష్టం కలుగుతుందని తెలిపారు. రైవాడ ఆయకట్టు భూములు ఎడారిగా మార బోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అదాని కంపెనీకి చెందిన ఏజెంట్లు ఈ ప్రాంతాన్ని చుట్టు ముట్టారని తెలిపారు. ఈ ప్రాంతంలోని నివాసం ఉంటూ పవర్ ప్లాంట్ పనులు ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే గిరిజనులు, ఎక్కడికక్కడ అడ్డుకోని పంపించేస్తున్నారని తెలిపారు. రైవాడ ఆయకట్టు క్రిందన ఉన్న గ్రామల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, నీటి సంఘాల చైర్మెన్లు, స్టానిక ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా రైతులను చైతన్యం చేసి, ఈ విషయమే జోక్యం చేసుకొని గిరిజనులను, రైతులను పోరాటానికి సిద్ధం చేయాలని కోరారు. గిరిజనులు పట్టువదలకుండా పోరాడు తున్నారని తెలిపారు. దీనికి రైవాడ రైతులు తోడు అయ్యి అడ్డుకోవాలని తెలిపారు. మారిక ఈ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం జరిగితే, దేవరాపల్లి మండలం లోని చింతల పూడి, కోండగంగుబూడి, కరక వలస, తామారబ్బ, కల్యాణి గుమ్మి, వీలుపర్తి పంచాయతీలో సగం గ్రామాలకు, రైవాడ ప్రాజెక్టుకు గల ఆయకట్టు భూముల రైతులకు తీవ్ర నష్టం జరుగు తుందన్నారు. దీంతో పాటు గిరిజనులు జీవన పరిస్థితి పూర్తి దెబ్బతినడంతో పాటు వన్య ప్రాణులకు, అటవీ ప్రాంతానికి నష్టం కలుగు తుందని తెలిపారు. ఇంత మందికి నష్టం జరుగు తుందని తెలిసి కూడా పాలక వర్గాలు, అదాని కంపెనీకి ప్రాజెక్టులను, అడవులను తాకట్టు పెట్టి పబ్బం గడుపు కోవాలని చూస్తున్నాయని తెలిపారు.అదాని హైడ్రోపవర్ ప్లాంట్ ప్రమాదం తీవ్రంగా ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ అధికారులు అనుమతులు ఇవ్వరాదని కోరారు. ప్రభుత్వ అధికారులు ఆనుమతులు ఇవ్వడం వలన ఈ ప్రాంతం లోని గిరిజనులకు, అదాని మనుసులకు ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రాంతంలోని హైడ్రోపవర్ ప్లాంట్ పనులు జరగాలంటే గిరిజనులు అనుమతి అవసరమన్నారు. ఇప్పటికే మారిక గ్రామానికి చేందిన గిరిజనులు తీవ్రమైన ఆగ్రహం తో వేపాడ తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెండు రోజులు వంటావార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారని అన్నారు. ఈ ప్రాంతంలో హైడ్రోపవర్ పీసాచట్టం అటవీ హక్కు లు వీటిని దిక్కరించి ప్రభుత్వం, పారెస్టు అధికారులు ఏ విధంగా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. గిరిజనులు చిన్న పాటి పోడు వ్యవసాయం చేస్తె కేసులు పెట్టె ప్రభుత్వం అడవులు నాశనం చేసే అదాని కంపెనీకి అడవులు తాకట్టు పెడతారా..

## ముస్సిపల్ సాధారణ సమావేశంలో నిధులు మంజూరులో వైసీపీ టీడీపీ సభ్యుల మధ్య .వాగ్వివాదం.

**నర్సీపట్నం టౌన్, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :**

నర్సీపట్నం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు . ఈ సమావేశంలో, కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది పర్యాటకులకు, అలాగే సింహాచలంలో క్యూ లైన్‌లో మరణించిన 8 మంది భక్తులకు సభ్యులు సంతాపం తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణంలో లోట్టేజీ, థర్డ్ వైరు, వార్డుల్లో అవసరమైన విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలను సభ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డిఈఈ కె.వి త్రినాధరావు మాట్లాడుతూ, సోలార్ వినియోగం పై వార్డుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని పేర్కొన్నారు. 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి తమ వార్డులోని లో వోల్టేజ్ సమస్యలు, వీధిదీపాల అసౌకర్యంపై పరిష్కారం కోసం డిఈఈ కి విజ్ఞప్తి చేశారు. 28వ వార్డు కౌన్సిలర్ డబ్బిరు శ్రీకాంత్, 9వ వార్డ్ జనసేన కౌన్సిలర్ సౌజన్య, 11వ వార్డ్ కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, 20వ వార్డ్ కౌన్సిలర్ రామరాజు తమ తమ వార్డుల్లోని విద్యుత్ సమస్యలను. సమావేశంలో ప్రస్తావించారు . కౌన్సిల్ సభ్యులు తెలిపిన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని డిఈఈ త్రినాధరావు తెలిపారు. నర్సీపట్నంలో ట్రాఫిక్ సమస్య అస్తవ్యస్తంగా ఉందని. రేష్ డ్రైవింగ్, బహిరంగ మద్యపానం, నెంబర్ లేని వాహనాలు. ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా ఉన్నాయని.. వ్యాపారస్తులు ఇష్టం వచ్చినట్లు సరుకుల అన్ లోడింగ్ చేస్తున్నారని టైమింగ్స్ లేకుండా ప్రధాన రహదారిపై అన్ లోడింగ్ వలన భారీ ట్రాఫిక్ జామ్ జరుగుతుందని, కృష్ణ బజార్ వద్ద పలావ్ పాయింట్ల వలన ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, నారాయణ స్కూలు వద్ద ట్రాఫిక్కు సమస్య ఎక్కువగా ఉందని, భారీ వాహనాలు సమయపాలన పాటించకుండా ప్రధాన రహదారిపై తిరుగుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నాయని, పలువురు కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు పట్టణ ఎస్సై ఉమామహేశ్వరరావు సమాధానమిస్తూ, అన్ని



ఏరియాలలో ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 8వ వార్డ్ కౌన్సిలర్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ, పట్టణంలో కుక్కల బెడద, కోతులు బెడద చాలా ఎక్కువగా ఉందని వాటిని అరికట్టాలని మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం జరిగిన నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్‌సమావేశంలో నిధులు మంజూరుకు సంబంధించి కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. మున్సిపాలిటీలో 9 నెలల కాలంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడురూ. 21కోట్ల నిధులు మంజూరు చేయించారన్న విషయంపై మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ, వీఎంఆర్డీఏ నుంచి కేవలం రూ.4.5 కోట్లు మాత్రమే తీసుకువచ్చారని, మిగతావి 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన నిధులన్నారు. ఈ నిధులు ప్రత్యేకంగా స్పీకర్ తీసుకొచ్చినవి కావని అలా తీసుకొస్తే వివరాలు చూపించాలని అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులు సరైన జవాబు చెప్పలేక ఇబ్బంది పడ్డారు. దీనికి స్పందించిన కౌన్సిలర్ పద్మావతి సమాధానం ఇచ్చారు. నర్సీపట్నం మున్సిపాలిటీకి రూపాయలు 20 కోట్లు కాదు 9 నెలల కాలంలో రూ.21 కోట్లు అభివృద్ధి నిధులుగా తీసుకురావడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవ చూపారన్నారు.. గత ప్రభుత్వం చేతకాని పని తీరు వల్ల 15వ ఆర్థిక సంఘం వెనక్కి వెళ్ళిన నిధులను స్పీకర్ తిరిగి తెచ్చారని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక అనవసరంగా మాట్లాడుతున్నారని పద్మావతి అన్నారు.

## గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యార్థులకు ఆటల పోటీలు తోపాటు క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈ మేరకు వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమమును రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచా లకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు మధు సూదనరావు కోరారు.ఈకార్యక్రమంలో కందుల అనంతరావుతో పాటు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని మృతి



**మక్కువ, ఏప్రిల్ 30,(మేజర్ న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని మృతి చెందిన ఘటన పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం , తూర్పు మామిడిలో జరిగింది. మక్కువ పోలీసుల అందించిన సమాచారం మేరకు.. తూరుమామిడి గ్రామానికి చెందిన కురసాన నూకమ్మ అలియా ఉమ (20) బొబ్బిలిలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తమ స్నేహితురాలు మెచ్యూర్ ఫంక్షన్ కు హాజరై , అనంతరం తిరిగి తను చదువుతున్న బొబ్బిలి కళాశాలకు వెళ్లేందుకు బుధవారం మధ్యాహ్నం తమ స్నేహితుడు పత్తికాయల శివ తో కలిసి స్కూటీపై తమ స్వగ్రామమైన తూరుమామిడి నుండి మక్కువ వైపు స్కూటీపై వెళ్తుండగా... మక్కువ నుండి శాంతేశ్వరం మీదుగా తూరుమామిడి వైపు అతివేగంతో వెళుతున్న ట్రాక్టర్ తప్పించబోయి రోడ్డుపై పడ్డారు. ఈ ప్రమాదంలో స్కూటీ వెనుక కూర్చున్న డిగ్రీ విద్యార్థిని కురకాని నూకమ్మ పై నుండి ట్రాక్టర్ చక్రం ఎక్కడంతో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందినట్లు మక్కువ ఎఎస్ఐ సాలూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి మృతులారి తండ్రి కురకాన జనార్ధన రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వెంకటభైరపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గంజి సింహాచలం ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. శవపంచినామా జరిపించి , మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు.

## చిన్నారిని అభినందించిన ఎమ్మెల్యే జయకృష్ణ



**పాలకొండ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా కూచిపూడి నాట్య ప్రదర్శనలిస్తూ, ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న పాలకొండకు చెందిన చిన్నారి కొండదాడి ఐతిహ్యాను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అభినందించారు. 2023వ సంవత్సరంలో హైదరాబాదులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఐతిహ్యాను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు సత్క రించారు. ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా మంగళ వారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చిన్నారి ఐతిహ్యకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు ఇచ్చిన సర్టిఫికెట్ మరియు మెడల్ ను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశవ్యా ప్తంగా మరిన్ని నాట్య ప్రదర్శనలు ఇచ్చి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, రాజాం ఏఎంసీ చైర్మన్ పొగిరి సురేష్ పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** 2025-26 విద్యా సంవత్సరానికి గాను 7, 9వ తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ వీర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో 7వ తరగతి 3 బాలురు,9వ తరగతిలో 2 బాలురు చెప్పనా సీట్లో ఖాళీగా ఉన్నా యన్నారు. 7వ తరగతికి: 11 నుండి 14 సంవత్సరాల లోపు,9వ తరగతికి: 13 నుండి 16 సంవత్స రాల లోపు వయస్సు ఉండాల న్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎస్టీ కులానికి చెందినవారై ఉండాలని, తల్లిదండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1,00,000 లోపు ఉండాలన్నారు. గుర్తింపు పొందిన పాఠశాలలో సంబంధిత తరగతికి ముందు తరగతిని పూర్తి చేసి ఉండాలన్నారు. ఎంపిక విధానం: అర్హత కలిగిన అభ్యర్థులకు పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడతారనీ, ఆసక్తిగల అభ్యర్థులు 10/05/2025 తేదీ లోపు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాఠశాల కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేయాలన్నారు. యగలరన్నారు. అయితే పరీక్ష మే నెల 11న నిర్వహిస్తామని అన్నారు.




## మాదక ద్రవ్యాల సమాచారం 1972 కు అందించండి

### జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి



**పార్వతీపురం ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదక ద్రవ్యాల సమాచారం ఉంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు అందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక అన్నారు. జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల సమాచారం ఎవరి దగ్గర ఏ రూపంలో ఉన్న అందించా లని, మాదకద్రవ్యాల నియంత్రణకు సహకరించాలని ఆమె కోరారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆమె పిలుపు నిచ్చారు. పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి భారీన పడకుండా పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్ లకు మాదక ద్రవ్యాల తనిఖీ కిట్లను అందజేశామని, శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు జిల్లాలో 394 ఈగల్ క్లబ్బులను పాఠశాలలో ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ పక్కాగా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాహనాల తనిఖీ సమయంలో రవాణాశాఖ అధికారులు అన్ని కోణాల్లోనూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిషోర్ మాట్లాడుతూ నవోదయ 2.0 క్రింద అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర తనిఖీల్లో భాగంగా రాయగడ, కోరాపుట్ జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 137 గ్రామాలను సారా ప్రభావిత గ్రామాలుగా గుర్తించామని అన్నారు. ఈ సమావేశంలో డి ఎస్పీ ఎం రాంబాబు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎం ఇ రమా జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి ఆషా, దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు కవిత, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు

**సీతానగరం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** మహిళా శిశు సంక్షేమ శాఖ బలిజిపేట ప్రాజెక్టు పరిధిలో సీతనగరం మండలంలో పెదభోగిల డంపింగ్ యార్డ్ హాల్ నందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మండల స్థాయిలో కిషోర వికాసం వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. మండల స్థాయి అంగన్వాడి సిబ్బంది శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ ఎస్. సులేఖ పాల్గొనడం జరిగింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మే 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిశోర బాలికలకు వేసవి సెలవుల్లో అవగాహన కార్యక్రమాలపై వివరిస్తూ బాల్యవివాహాలు రుతుక్రమ, పరిశుభ్రత, బాలల హక్కులు, పోషణ, ఆరోగ్యం, లింగ సమానత్వం, విద్య ఆవశ్యకత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, తదితర అంశాలపై వివరించారు. మండలంలోని గ్రామ సచివాలయాల స్థాయిలో క్యాలెండర్ లో సూచించిన తేదీలలో అవగాహన సదస్సులు నిర్వహించి తీసుకురావాలని క్యాలెండర్ లో ఉన్న వివరాలను తెలియజేస్తూ మే 2న కార్యక్రమంలో పాల్గొవాలని .సెషన్- 1లో బాలికల సమిష్టి పరిచయం, ఒకరినొకరు తెలుసుకోవడం.. మే 6న సెషన్ 2లో రుతుక్రమ పరిశుభ్రత, నిర్వహణ మరియు లైంగిక విద్య.. మే 13న సెషన్ 4లో బాలల హక్కులు, మరియు బాలల రక్షణ పి ఓ సి ఎస్ ఓ... మే 16న సెషన్ 5లో కౌమార దశలో ఇనుము లోపం, రక్తహీనత.... మే 23న సెషన్ 7లో



విద్య కెరీర్ మార్గదర్శకత్వం, మరియు నైపుణ్యాల ప్రాముఖ్యత... మే 27 న సెషన్ 8లో సైబర్ భద్రత మరియు ఆన్ లైన్ భద్రత సమస్యలు... జూన్ 3న సెషన్ 10లో కౌమార బాలికల నాయకత్వం, మరియు సాధికారత... జూన్ 6 న సెషన్ 11లో శారీరక వ్యాయామం, క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత.... పై కిషోర వికాసం వేసవి సెలవుల క్యాలెండర్ లో సూచించిన పలు తేదీలలో సెషన్ అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పి. శ్రీధర్, లీగల్ ప్రోబషన్ ఆఫీసర్, ఓ ఆర్ డబ్ల్యు హరికృష్ణ, శిశుగృహ సోషల్ వర్కర్ ఏ. రమ్య,, చిల్డ్రన్ హోమ్ ఇంచార్జి - జి. అన్నపూరన్,అంగన్ వాడి సూపర్వైజర్ బి.పద్మావతి, మహిళా సంరక్షణ అధికారులు, వైద్య సిబ్బందులు అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.




# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ...

**- ఉగ్రవాద ముసుగులో అశాంతి హేయమైన చర్య: లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణసాహు..**




నరసన్నపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో విహార యాత్రికులపై జరిగిన హేయమైన ఉగ్రవాదదాడిని నరసన్నపేట లైన్స్ క్లబ్ మిలియన్ తీవ్రంగా ఖండిస్తుందని లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ అన్నారు. నరసన్నపేట పట్టణంలో పహల్గామ్ బాధిత కుటుంబాలకు శాంతి కలగాలని లైన్స్ క్లబ్ మిలీనియం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాద దాడుల ముసుగులో దాయాది దేశం చేస్తున్న చర్యలపై భారత్ ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని, హిందూ యాత్రికులపై విచక్షణారహిత దాడి హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, ముష్కరుల ముసుగులో దాడులను ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా ఖండించాలని, దాడులు చేస్తున్న వారిని ఉపేక్షించకుండా కఠిన చర్యలు చేపట్టాలని లైన్స్ క్లబ్ తరపున అధ్యక్షులు రమణ సాహూ విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు లైన్స్ క్లబ్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందని, దేశంలో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా హింసావాదులను తుది ముట్టించాలని లైన్స్ క్లబ్ ప్రతినిధులు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో నరసన్నపేట కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సాయిరాం ట్రెజరర్ బుజ్జి, ఆర్ సి రంగనాథ్, బాలగంగాధర్, ఫకీర్, రంగ ప్రసాద్, కె. రమేష్, పి. రమేష్, పాగోటి రామకృష్ణ, బోయిన సురేష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం తోటాడ, దూసి, అక్కివరం, వంజంగి గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో చెట్ల కొమ్మలు తొలగించట, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలియజేశారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## భక్తులకు శ్రీలక్ష్మీనరసింహస్వామి నిజరూప దర్శనం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం సైలాడ పంచాయతీ దివంజిపేట గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి చందనం తొలగించి నిజస్వరూప దర్శనం భక్తులకు కల్పించారు. స్వామివారికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం,నారి కళాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. స్వామివారి నిజ రూప దర్శనాన్ని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ ఆలయాన్ని పూర్వీకులు కాలంలో స్వామివారి ఆలయం ముందు ఒక నుయ్యి ఏర్పాటు చేయడంతో అందులో స్వామివారి పాదాలు కనిపిస్తాయి. స్వామివారికి చందనం తయారుచేసి అలంకరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారని ఆలయ అర్చకులు మురపాక ప్రకాష్ శర్మ, రాహుల్ శర్మ, నవీన్ శర్మలు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.

## సరుబుజ్జిలి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సరుబుజ్జిలి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల యరగాం ఫీడర్ పరిధిలో మరమ్మత్తులు, చెట్టుకొమ్మలు తొల గింపులు పనుల వలన శుక్ర వారం విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని విద్యు త్‌శాఖ ఈఈ పైడి యోగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యుత్ సరఫరా అంతరాయం వలన గోనెపాడు, బప్పడం, కూన జమ్మన్నపేట, కాగితాపల్లి, తెలికి పెంట, పాతపాడు, యంగాం, సుబ్బ పేట, పెద్ద సవలాపురం గ్రామా లకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుం దన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని సూచించారు.

## అధికారులతో సమీక్షించిన పియుసి చైర్మన్ కూన రవికుమార్



ఆమదాలవలస,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

ఆమదాలవలస ఎమ్మెల్యే, శాసనసభ పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించి అధికారులతో కలిసి రాజధాని అమరావతిలోని అసెంబ్లీ కమిటీ హాలు లో పియుసి మీటింగ్ బుధ వారం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రెటరీ సుబ్బారెడ్డి అకౌం టెంట్ జనరల్, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మజ ఆఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించి సంస్థలు పనితీరు పైన సమీక్షించారు.

# మూగుపురం" వాసుల చిరకాల కళ నెరవేరిన వేళ



సారవకోట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం పెద్దలంబ పంచాయతీ తెంబూరు హిరమండలం ఆర్ అండ్ బి రహదారి నుంచి మూగుపురం గ్రామానికి 2018'వ సంవత్సరంలో ఆనాటి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి 'ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు" నుండి నిధుల మంజూరు చేసి ఫార్మేషన్ జీఎస్బీ అయిన తరువాత రోడ్డు మార్గం అర్ధంతరంగా నిలిచిపోయింది. 2019సంవత్సరములో బగ్గు ఓటమి తరువాత వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడి కీలకమైన డిప్యూటీ సీఎం హోదాలో కీలకమైన రెవిన్యూ శాఖ నిర్వహించిన ధర్మాన కృష్ణదాస్ అభివృద్ధిని విస్మరించటం జరిగింది. ఎలక్షన్ ముందు ఇదే రహదారి కి శంకుస్థాపన శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన కృష్ణదాస్ పనులను విస్మరించటం జరిగిందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ విమర్శలు గుప్పించారు. నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన తర్వాత రూ.70. 00 లక్షల ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరు నిధులు చేయడమే కాకుండా కేవలం రెండు నెలల లోపే పక్క బిటి రహదారిని పూర్తి చేసి గ్రామస్తులకు అంకితం చేయడం జరిగిందన్నారు. ఇదే పంచాయతీ తెంబూరు రూ.45.00లక్షలు నిధులు పూర్తి చేయటం మరియు తెంబూరు హిరమండలం రహదారి నుంచి పురుషోత్తకగ్రకు రూ. 140.00 లక్షలు తో బిటి రహదారి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు

# టిడిపిని నమ్ముకుంటే సముచిత స్థానం

**-కష్టపడే వారికి పార్టీలో గుర్తింపు**

**-విలేకరుల సమావేశంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల**



ఆమదాలవలస, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

టిడిపిని నమ్ముకుని నిస్వార్థంగా పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గల టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిలో 1982వ సంవత్సరము నుండి నేటి వరకు పార్టీలో ఉంటూ అభివృద్ధి కోసం పని చేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ నమ్ముకున్న వారికి ఎప్పుడైనా మంచి స్థానం దొరుకుతుందని అనడానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. ఎంతమంది రాజకీయ నాయకులు పార్టీలు మారినప్పటికీ టిడిపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశానని వివరించారు. నా యొక్క పనితనాన్ని గుర్తించి నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ సిఫారసుతో కేంద్ర, రాష్ట్ర మంత్రులు అచ్చం నాయుడు, రామ్మోహన్ నాయుడు కృషి ఫలితంతో నేడు డిసిసిబి చైర్మన్ పదవి దక్కిందన్నారు. రాజకీయాల కక్షలతో తన తండ్రిని కోల్పోవలసి వచ్చిందని వివరించారు. సరుబుజ్జిలి మండలం శలాంత్రి గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీటీసీగా, జడ్పిటిసిగా ఎన్నో పదవులు చేపట్టడం జరిగిందని వివరించారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన తనకు అధిష్టానం గుర్తించి నాకు ఈ పదవి కట్టబెట్టారని తెలిపారు. నాకు ఈ పదవి ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి లోకేష్ కు ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లాలో కూటమి నాయకులందరి సహకారము తోనే తనకు డిసిసిబి చైర్మన్ పదవి దక్కిందన్నారు. జిల్లాలో సహకార బ్యాంకులను ప్రతిష్టపరిచి రైతులకు సకాలంలో రుణాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని సూర్యం తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు, టిడిపి నాయకులు అంబళ్ళ రాంబాబు, పల్లి సురేష్, మీసాల రామారావు, తదితరులు పాల్గొన్నారు

**పహల్గామ్ విహారయాత్రికులపై**

# దాడి హేయమైన చర్య..




నరసన్నపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో విహారయాత్రికులపై పాకిస్తాన్ తీవ్రవాదులు హేయమైన చర్యలో భాగంగా 28 మందిని హతమార్చిన సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, విహారయాత్రికుల ఆత్మకు శాంతి కలగాలని నరసన్నపేట పట్టణంలో వర్తక వాణిజ్య సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మత చాందస వివాదాలకు ప్రేరణ కల్పించే శక్తులను తుదముట్టించాలని, భారతదేశ సమగ్ర సమైక్యతకు భంగం కల్పించే విధ్వంసకర చర్యలను భారత తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా వర్తక వాణిజ్య సంఘ ప్రతినిధులు టిడిపి రాష్ట్ర వాణిజ్య కమిటీ సెక్రెటరీ జామి వెంకట్రావు , ఎంపీటీసీ సభ్యులు వైశ్యరాజు కేశవరాజు అన్నారు. ఈ ర్యాలీలో ఊన్న పెద్దబాబు, శ్రీను పూర్వా నాగరాజు వర్తక వాణిజ్య సంఘ ప్రతినిధులు, వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పంటలు పండించాలి: షణ్ముఖరాజు

గరుగుబిల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: మండలంలోని నంది వానివలస, తోటపల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో విత్తనబంతులు తయారు చేయించడంతో పాటు పలు రకాల పంటలు పరిశీలించారు. ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి షణ్ముఖరాజు రైతులతో మాట్లాడు తూ మనం తినే ఆహారం ఏవిధమైన రసాయనిక ఎరువులు- పురుగు మందులు ఉపయోగించకుండా సహజ వనరులను ఉపయోగించు కుని పండించే పంటల ఉత్పాదకాలు వినియోగించడంవలన ఆరోగ్య కరంగా ఉంటామని, విష పదార్థాలు పంటలపై ఉపయోగించిన ఆహార పదార్థాలు తినడంవలన అనారోగ్యం గురికావాల్సి వస్తుందన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్న - అనారోగ్యంగా ఉండాలన్న అది మన చేతులలో ఉందని ఈమేరకు ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించి ఆరోగ్యాలను కాపాడు కోవడమే కాకుండా భావితరాలకు మంచి వాతావరణాన్ని,సారవంత మైన భూమిని,ప్రకృతిని కాపాడు కునేటట్లు చేయాలన్నారు.



పలు రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, ఒండ్రు మట్టి మరియు ఘనజీవామృతం పొడి, కట్టెల బూడిదను పొరలు పొరలుగా పట్టించడం వలన విత్తనం గుండ్రని బంతివలే ఏర్పడుతుందన్నారు. పొలంలో నేరుగా జల్లుకోవడం వలన, పక్షులు మరియు సూక్ష్మ క్రిములు నుంచి నష్టం కలగకుండా ఉంటుందని, వర్షాలు పడిన తక్షణ మే మొలక శాతం ఎక్కువగా వస్తా యన్నారు. వివిధమైన ఖర్చు లేకుం డా పంటలు బాగా పండి దిగుబడు లు పెరుగుతాయని, జిల్లాలోని 15 మండలాల్లో ఈవిత్తన బంతులు తయారు చేసే కార్యక్రమంలో కార్య కర్తలు, రైతులకు అందు బాటులో ఉండి తయారు చేయించడం జరుగుతుందన్నారు.

పలు పంటలు వేసుకో వడం వలన కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందన్నారు. మొక్కలలో జీవ వైవిధ్యం పెంపొం దించడంతో పాటు అనేక రకాల పంటలు దిగుబడులు రావడం జరుగుతుందని జిల్లా ప్రకృతి వ్యవ సాయ ప్రబంధకులు షణ్ముఖరాజు తెలిపారు. పురుగులు, తెగుళ్ళు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని ,భూమి సారవంతం చెందు తుందని అందుకు ప్రతి రైతు ఏకపంట విధానం నుంచి బహుళ పంటల విధానం వేసుకోవడం వల్ల తక్కువ విస్తీర్ణంలో,ఎక్కువ దిగు బడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, సిబ్బంది డి వెంకట నాయుడు,జి లత, రైతులు అంబటి రమేష్,గంగు నాయుడు, ఉమ,తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దుర్ఘటన కూటమి ప్రభుత్వ వైఫల్యమే

### అద్దాల వెంకట వర్మరాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: చందనోత్సవం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి అప్పన్న దర్శనానికి లక్షలాదిగా భక్తులు తరలి వస్తారని ఎలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం గోడ కూలి 7 గురు భక్తులు ప్రాణాలు కోల్పోయి, పలువురు తీవ్రంగా గాయపడితే ఘటన జరిగాక తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామంటూ, ప్రభుత్వం తరుపున ఆ కుటుంబానికి అండగా ఉంటాం అనే స్టేట్మెంట్ తో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు సరిపెడితే సరిపోతుందా అని కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అద్దాల వెంకట వర్మ రాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తిరుపతిలో ఘటన జరిగి కొద్ది నెలలు కూడ కాలేదు, అప్పుడే సింహాచలంలో ఈ ఘోర ఘటన జరగడం పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని వర్మ రాజు విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యం చేతకాని తనం వల్ల చాలా మంది అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రభుత్వానికి కావల్సింది భద్రత కాదని ప్రజల హుండీ సొమ్ము అంటూ ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మరణించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తగు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## శ్రీ సంతోషిమాత ఆలయ ప్రారంభోత్సవం



ఆరిలోవ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : జీవీఎంసీ,12వ వార్డు లీలాసుందరయ్యానగర్ లో కీ. శే లు అట్టాడభగవాన్ దాసు , కుమారులు,అట్టాడ సూర్య భగవాన్, ఉష దంపతులు నిర్మించిన శ్రీ సంతోషిమాత ఆలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఉపాధ్యక్షులు, కొత్తలి గోపాల్, పందిరి నర్సింగ్,గడిపాము రవికుమార్, రాపర్తి గణపతి, తిమోతి, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## పింఛన్‌లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : ఎంపీడీవో



గరుగుబిల్లి, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్ : ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్లు మే నెలకు సంబంధించి గురువారం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. మండలానికి సంబంధించి జీవిత భాగస్వామి కొత్త పెన్షన్లు 77 మంజూరయ్యాయని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. ఫించన్ లు పంపిణీకి సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు సలహాలు అందజేయడం జరిగిందన్నారు. గురువారం సాయంత్రంలోగా పింఛన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొ న్నారు. పంపిణీ చేయగా ఇంకా ఎవరైనా పింఛన్లు తీసుకోని యెడల ఆవివరాలను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంకు తెలియ జేయాల్సి ఉందని తెలిపారు.

## మూడు రకాలుగా నష్ట పోయిన జీడీ రైతులు

గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్): ఈ ఏడాది జీడీ రైతులు మూడు రకాలుగా నష్ట పోయారని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం గుమ్మ లక్ష్మి పురంలో ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ ఏడాది జీడీ రైతు ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాక, పండిన పంట సకాలంలో అధికారులు కొనుగోలు చేయక, రాష్ట్ర ప్రభుత్వం జీడీ రైతుకు మేలు చేసే ఆలోచన, నిర్ణయాలు చేయక ఇలా మూడురకాలుగా జీడీ రైతులు, ప్రధానంగా గిరిజనులు నష్ట పోయారని రంజిత్ కుమార్ వివరించారు. ఇప్పటికైనా జీడీ రైతుకు, జీడీ సాగు చేసిన గిరిజన రైతులకు ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఐ టీ డి ఏ, పి ఓ లు చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.

## 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభం



ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులు కాని137 మంది విద్యార్థులకు ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి ఐఏఎస్ వారి ఆదేశానుసారం బాలికలకు ఆశ్రమ పాఠశాల సీతంపేట లోను బాలురకు బాలురఆశ్రమ పాఠశాల సీతంపేట లోను శిక్షణ తరగతులను ఏటీడ శ్రీ చిన్న బాబు డిడి శ్రీ అన్నదొరగారు ఉప విద్యాశాఖ అధికారి కేఆర్పి కుమార్ పీఎంఆర్సి సిబ్బంది ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏటీడబ్ల్యూవో గారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని విషయ నిపుణుల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ మే 19 నుండి జరగబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో చక్కగా వ్రాసి ఉత్తీర్ణత సాధించాల్సిందిగా కోరారు . ఈ శిక్షణ తరగతుల్లో ఏ ఎం ఓ కోటి బాబు సి ఎం ఓ చిరంజీవిలు రాములమ్మ జిసిడిఓ జిసిడిఓ రాములమ్మ ప్రధానోపాధ్యాయులు చంద్ర రావు వసంతలక్ష్మి విషయ నిపుణులు వేణుగోపాల్ కామేశ్వరరావు ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం, కళారంగానికి విజయ్‌కుమార్ విశేష సేవలు: ఎమ్మెల్సీలు




నెల్లిమర్ల, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: ఎంఇఓ ఈపు విజయ్ కుమార్ విశేష సేవలందించారని ఎమ్మెల్సీలు డాక్టర్ పివిపి సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు), గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో మండలానికి చెందిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీలతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు విజయ్ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీలు మాట్లాడుతూ కేవలం విద్యారంగానికే గాకుండా కళారంగానికి విజయ్ కుమార్ ఎనలేని సేవలందించారని కొనియాడారు. గత ఐదు దశాబ్దాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారన్నారు. అలాగే నాటక రంగంలో నంది సహా ఎన్నో అవార్డులను అందుకున్నారని చెప్పారు. కార్యక్రమంలోనగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, టీడీపీ రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, డీఈఓ మాణిక్యం నాయుడు, డిప్యూటీ డీఈఓలు వెంకటరమణ, మోహనరావు, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, పీ ఆర్ టీ యూ సంఘాల ప్రతినిధులు సత్యం, రాము, శ్రీనివాసరావు, ఈశ్వరరావు, త్రినాధ్, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వంపై ఆగ్రహ జ్వాలలు!



- సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్న డ్వామా అధికారులు.!
- తమకూ వర్క్ ఫ్రమ్ హోమ్ పనులు కావాలని వేతన దారుల డిమాండ్!
- డిజిటల్ సిగ్నేచర్ కీ హై ఎన్నో అనుమానాలు.!

మెరకముడిదాం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్. ఏపీఓ విధులు నిర్వహణలో అలసత్వం పై డ్వామా అధికారులు నీదీ తెనాలే.నాదీ తెనాలే అన్న చందంగా వ్యవహరించడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఏప్రిల్ 23 వ తేదీన" మేజర్ న్యూస్" లో ప్రచురితం కాబడిన "రెండేళ్లగా **ఏపీఓ కుర్చీ ఖాళీ కారణాలేంటి " ఏప్రిల్ 28 న ఉపాధి హామీ లో వర్క్ ఫ్రం హోమ్ " పేరిట వరుస వార్తా కథనాలు వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే.** అయితే ఈ కథనాల లో ఆధారాలు కళ్ళకు కట్టినట్టు కనబడినా, మండల ఉపాధి అధికారులు గానీ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారి గానీ ఇంతవరకూ స్పందించక పోవడం పై ఉపాధి వేతన దారుల నుంచి ఆగ్రహవేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఆధారాలు కళ్ల ముందు ఉన్నప్పుడు" జిల్లా నీటి యాజమాన్య సంస్థ" ఎందుకు మీన మేషాలు లెక్కిస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల్లో దీనిపై చెడుగా సంకేతాలు వెళ్ళక ముందే చర్యలుకు ఉపక్రమించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో వేతన దారులు మాత్రం ఈ వర్క్ ఫ్రమ్ హోమ్ వార్త పై పెద్ద ఎత్తున స్పందిస్తున్నట్లు సమాచారం. తమకు కూడా వర్క్ ఫ్రం హోం పనులు కావాలని కోరితే ఎలా ఉంటుందో నని ఆలోచనలో పడ్డట్లు సమాచారం. ఒక్క క్షణం పనుల పర్యవేక్షణకు వచ్చి వెళ్ళే అధికారులకే వర్క్ ఫ్రమ్ హోమ్ డ్యూటీ కావాల్సి వచ్చినప్పుడు నెలలు తరబడి ఎండనకా, వాననకా పనుల చేస్తున్న కూలీలకు సేద తీర్చుకోడానికి ఉద్యోగులు మాదిరిగా తమకు కూడా ఉపాధి పనిలో కొన్ని పని దినాలకు వెసులు బాటు కల్పించాలని కొంత మంది ఉపాధి కూలీలు వ్యంగ్యాస్త్రాలు విసురుతూ, అధికార్లు తీరుపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగి పై మండల ప్రోగ్రామింగ్ అధికారిగానీ, లేదా ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ గానీ ఇంత వరకూ జిల్లా అధికారులకు నివేదికలు ఇచ్చారా! లేదా! అన్న దాని పైనా కూడా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా మండల ఉపాధి హామీ ప్రోగ్రామింగ్ అధికారి మండల ఉపాధి కార్యాలయంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు పై జిల్లా నీటి యాజమాన్యం సంస్థకు" నివేదికలు పంపించాలని కోరుతున్నారు. ఉపాధి హామీ పథకం అమలులో జరిగే "ఫైనాన్సియల్ కమిట్మెంట్ "కు అనగా ఏపిఒ " డియస్కే " ఇతరులు వినియోగం పైన, వస్తున్న ఆరోపనలుకు వాటికి సంబంధించిన లావా దేవీలకు ఎవరు బాధ్యులు. ఇవన్నీ భేతాళ ప్రశ్నలు.ఈ సమస్య మరింత జటిలమై, అధికారులు మెడకు చుట్టుకునే అవకాశం కూడా లేక పోలేదనే గుస, గుసలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఎపిఒ "డిజిటల్ సిగ్నేచర్ కీ "ఎవరు ఎలా వాడుతున్నారు. అనే విషయాలపై పరిశోధనాత్మక కథనం తరువాయి వార్తలో చూడగలరు.ఇప్పటికైనా జిల్లా నీటి యాజమాన్య సంస్థ స్పందించి మెరకముడిదాం కు రెగ్యులర్ ఏపీఓ ను నియమించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష



**బాడంగి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న పనులపై ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం సమగ్ర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షలో పలు కీలక సూచనలు, ఆదేశాలు ఆయన జారీ చేశారు పనికిచ్చే సగటు వేతనం రూ.300 నుండి రూ.307 మధ్య ఉండేలా చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయకులకు ఎంపీడీవో సూచించారు, ప్రతి పంచాయతీలో కనీసం నాలుగు ఫాం పాండ్స్ గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఏప్రిల్, మే నెలల్లో కలిపి కనీసం 3.5 లక్షల పర్సన్‌డేస్ సాధించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న క్యాటిల్ షెడ్లను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. వేజ్ సీకర్లంతా ఉదయం 6 గంటలకే పని ప్రదేశానికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పని ప్రదేశాల్లో పల్చని మజ్జిగ లేదా శుద్ధి చేసిన మంచినీరు అందుబాటులో ఉండాలి పని ప్రదేశాల్లో ఎండ తీవ్రత దృష్ట్యా టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ నెలాఖరునాటికి వ్యక్తిగత ఇంకుడు గుంతల పనులు పూర్తయ్యేలా చూడాలని చెప్పారుమస్టర్ ఎక్కడైనా దిద్దుబాటు లేకుండా ఖచ్చితంగా ఉండాలని, అలాగే పని ప్రదేశాల్లో మస్టర్ రోల్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో ఏ పీ ఓ, టి ఏలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సమీక్షా సమావేశం



**బాడంగి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** డిజిటల్ అసిస్టెంట్లు తో బుధవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఈ-సర్వీస్ లావాదేవీలలో వచ్చిన మొత్తం నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ప్రభుత్వ ఖాతాలోనే జమ చేయాలని ఆదేశించారు. ప్రతి సచివాలయం నుండి బయోమెట్రిక్ హాజరు రిపోర్ట్‌ను ప్రతి రోజు ఉదయం 10:40 గంటలకు సంబంధిత అధికారులకు పంపించాలి. హాజరు సమాచారం సమయానికి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు మూవ్మెంట్ రిజిస్టర్‌ను క్రమంగా నిర్వహించడం తప్పనిసరి అని, ఇది పరిపాలనా పారదర్శకతకు మరియు హాజరు నిబంధనల అమలుకు చాలా అవసరమని గుర్తు చేశారు.ఈ ఆదేశాలను ప్రతి డిజిటల్ అసిస్టెంట్ అమలు చేయాలని అధికారుల సూచనల మేరకు కార్యాచరణ చేపట్టి, ప్రభుత్వ విధానాల అమలులో భాగస్వామ్యం కావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## మే దే రోజు పనికి రెట్టింపు వేతనం అందిస్తాం

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం మే 1న జరుపుకోవడం అనవాయితీగా వస్తోందని జిల్లా ఉప కార్మిక కమిషనర్ ఎస్ డి వి ప్రసాద రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు కార్మికులకు ప్రభుత్వం సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ రోజున ఎవరైనా యజమాని కార్మికునితో పని చేయించుకుంటే, అందుకు బదులుగా ఏదో ఒక పని రోజున ఆ కార్మికునికి సెలవు ఇవ్వాలని సూచించారు. కార్మిక దినోత్సవం రోజు పని చేయించుకున్నందుకు ఆరోజుకు రెట్టింపు వేతనాన్ని ఆ కార్మికునికి చెల్లించాల్సి ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## కాశ్మీర్ దాడి నేపథ్యంలో
# వాహనాల తనిఖీ




**రామభద్రపురం, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ :** కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన దాడికి సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మంగళవారం ఎస్ఐ వెలను ప్రసాదరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేలుడు పదార్థాలు వంటివి అక్రమ రవాణా జరుగుతున్నాయన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే మద్యంతాగి వాహనాలు నడిపిన వారిపై జరిమానాలు విధించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని సూచించారు. ఇటీవల కాలంలో హెల్మెట్లేకుండా ప్రమాదం జరిగినప్పుడు ఎంతో మంది మృతిచెందిన సంఘటనలు జరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిం చాలని కోరారు. ఈ తనిఖీల్లో ఏ ఎస్ ఐ అప్పారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మే 20న జరిగే సమ్మెతో బీజేపీకి బుద్ధి చెప్పాలి



**బొబ్బిలి, ఏప్రిల్ 30: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణ అంగనవాడి కార్మికుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు మాట్లాడుతూ ఎందరో కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న చట్టాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం రద్దుచేసి పరమ దుర్మార్గమైన కొత్త లేబర్ చట్టాలనుఅమలు చేయాలని చూస్తున్న కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి గట్టిగా మే 20 సమ్మె ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు.కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టిందే కాక కార్మికుల శ్రమను దోపిడీ చేయడానికి కనీస వేతనాలు చట్టం రద్దు, సమ్మె హక్కు రద్దు, 8 గంటల నుండి 12 గంటలు పని, సమ్మెలు చేస్తే జైలుకు పంపిస్తాం అని కొత్త చట్టాల్లో పొందుపరిచారు. ఇంకా అనేకమైన కార్మిక వర్గానికి నష్టం చేసిన చట్టాలు ఉన్నాయి. ఇంతకంటే దుర్మార్గం ఏమైనా ఉందా అన్నారు. యావత్ కార్మిక వర్గం మోడీ ప్రభుత్వంగ్ చేస్తున్న ఈ చట్టాలకు వ్యతిరేకంగా మే 20 జరిగే సమ్మె అందరం జయప్రదం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక వర్గం చావో, రేవో తేల్చుకోవడానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ప్రాజెక్ట్ అంగనవాడి యూనియన్ నాయకులు జె. కామేశ్వరి, ఉమా అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పరిశ్రమలు గ్రామాలను దత్తత తీసుకోవాలి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** పరిశ్రమలు గ్రామాలను దత్తత తీసుకొని మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని లంకలపల్లి పాలెం గ్రామంలో అరబిందో పరిశ్రమ కు చెందిన సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్థానిక సర్పంచ్ రౌతు వెంకటరత్నంతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ తాను పరిశ్రమలకు ఎప్పుడు వ్యతిరేకం కాదని, పరిశ్రమలు గ్రామాల్లో భూగర్భ జలాలు పాడవకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ లు వంటివి ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్థానికులకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామాలు మరింత అభివృద్ధి చెందేలా, గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు సి ఎస్ ఆర్ నిధులను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ జలపారి శివ, బాల అప్పలరాజు, ఉపేంద్ర, వైకాపా నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వేసవి శిక్షణ తరగతులు



**తెర్లాం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** స్థానిక గ్రంథాలయం లో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా తరగతులను మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధరావు పరిశీలించారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా గ్రంథాల అధికారి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షలను పరిశీలించిన విద్యాశాఖ అధికారి జె .త్రినాధరావు పిల్లల్లో గల నైపుణ్యతను గ్రహించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా తెర్లాం అంగన్వాడి కేంద్రం-5 కార్యకర్త వై శ్రీదేవి పిల్లల శ్రద్ధను చూసి రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయడం విజ్ఞానం పెంపొందించుకోవడం పట్ల ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పిల్లలకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:**మండలములోని పేద కుటుంబాలకు చెందిన ఎస్ సి ఎస్టి బిసి మైనారిటీ పిల్లలు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను పొందేందుకు గాను విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)సి) ప్రకారం 25% సీట్లు కేటాయించ బడ్డాయని వీటికి అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఎం ఈ ఓ సి ఎచ్ కూర్మారావు తెలిపారు ఎవరైతే బి పీ ఎల్ కుటుంబాలకు చెంది సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 120000 పట్టన ప్రాంతాలలో 144000 ధాట కుండా ఉంటుందో వారు అలాగే అనాథ పిల్లలు ఎచ్ ఐ వి బాధితులు దివ్యంగా పిల్లలు ఒకటవ తరగతి లో కార్పొరేట్ సి బి ఎస్ ఈ ప్రవేట్ పాఠశాలలో చేరేందుకు తల్లి దండ్రులు ఏప్రిల్ 28 నుంచి మే 15 లోపు సచివాలయాలు మీ సేవ కేద్రాలలో దరకాస్తు చేసుకోవాలని ఎం ఈ ఓ సూచించారు ఈ 25% సీట్లు విభజించి ఎస్ సి ఎస్ టి బి సి మైనారిటీ లకు కేటాయిస్తారని ఇలా అర్హత పొందిన విద్యార్థులకు 1 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ప్రభుత్వమే పూర్తి ఫీజును ఆయా స్కూల్స్ యజమాన్యాలకు నేరుగా చెల్లిస్తుంది అన్నారు .

## బాడంగి గ్రంథాలయంలో స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు



**బాడంగి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు బాడంగి గ్రంథాలయంలో 2025 ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు 40 రోజుల పాటు వేసవి స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతుల మూడవ రోజు బుధవారం పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషుతో పాటు తెలుగు పద్యాలు బోధించారు. పిల్లలు ఎలా ఉండాలి, ఎలా నడుచుకోవాలి అనే విషయాలను వివిధ సంఘటనల ద్వారా సులభంగా అర్థమయ్యేలా వివరించారు. అదే విధంగా, బాడంగి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు షేక్ రహీమ్ చిన్నారులకు నీతి కథలు చదివించి ఆటలు, పాటలతో వినోదాత్మకంగా నేర్పించారు. ఉపాధ్యాయురాలు లక్ష్మీ పార్వతీ విద్యార్థులకు గణితంపై ట్రిక్స్ నేర్పారు. గ్రంథాలయాధికారి ఆర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు

## రామభద్రపురంలో వర్షం... రైతుల హర్షం



**రామభద్రపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లో మంగళవారం రాత్రి, బుధ వారం కురిసిన వర్షాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం కారణంగా వంట పొలాలు సిద్ధం చేస్తున్నారు. ఈ అకాల వర్షాల్లో నవధాన్యాలు సాగుచేసుకున్నట్లైతే నేల సారవంతం అవ్వడమే కాకుండా కార్మన్ శాతం కూడా పెరుగుతుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. దీనివలన రానున్న ఖరీఫ్ సీజన్లో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గుతుందని, సేంద్రీయ ఎరువులకు ఈ నవధాన్యాలు ఎంతో ఉపకరిస్తామని తెలిపారు. అలాగే న ఎవ్వులు, పెసలు సాగుచేయడానికి ఈ వర్గాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.




# మట్టి నమూనాల సేకరణకు రైతులు సహకరించాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :** మట్టి నమూనాల సేకరణకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయాధికారి వి. వెంకటయ్య కోరారు. మండల వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలో 110 మట్టి నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ దిశగా వివిధ గ్రామాల్లో ఈ మట్టి నమూనాలు సేకరిసున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు ముందే ఈ మట్టి నమూనాలను ల్యాట్కు పంపించి భూసార పరీక్షలు చేపట్టి కార్డులను రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు. దీనివలన మట్టిలో సూక్ష్మ పోషకాలు, నైట్రోజన్, పొటాషియం, ఫాస్టరస్, కార్బన్ శాతం ఏ శాతంలో ఉన్నాయో తెలుసుకోవచ్చునని, దాని ఆధారంగా ఎరువుల వినియోగం, పంటల యాజమాన్యంతో సాగుచేయడం వలన అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల వారీగా ఈ మట్టి నమూనాలను విరివిగా సేకరిస్తున్నామని తెలిపారు. రావివలస, రామభద్రపురం, ఆరికతోట తదితర గ్రామాల్లో మట్టి నమూనాల సేకరణ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో తారాపురం ఏఈవో పి. వెంకటరమణ, రామభద్రపురం ఏఈవో సునీత, ఏఏవో కాం డలరావు పాల్గొన్నారు.

# మారనున్న బాడంగి రూపు రేఖలు



**బాడంగి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** రానున్న ఆరు నెలల్లో బాడంగి మండలం అభివృద్ధి పరంపరలో కీలక మలుపు తిప్పబోతోంది. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయనగరం జిల్లాలోని బాడంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా గట్టి కృషి చేస్తున్నట్లు సంకేతాలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. బొబ్బిలి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే బేబీ నాయన అసెంబ్లీలో తమ నియోజకవర్గ సమస్యలను బలంగా ప్రతిపాదించారు. అలాగే సీనియర్ రాజకీయ నాయకుడు, బొబ్బిలి బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు ప్రతిసారి ముఖ్యమంత్రిని కలిసినప్పుడు బాడంగి అభివృద్ధి అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇకపోతే, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు కూడా మండల అభివృద్ధిపై దృష్టి సారించారు దీనితో ఇటీవల చిలకపాలెం నుంచి బాడంగి మీదుగా పార్వతీపురం వయా రాయగడ వరకు సుమారుగా 137 కిలోమీటర్లు నాలుగు లైన్ల ఆర్ అండ్ బి హైవే నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. సుమారు పది రోజుల క్రితం రహదారి విస్తరణ కొలతల సర్వే పనులు పూర్తి కాగా, త్వరలోనే నిర్మాణం ప్రారంభం కానుందని సమాచారం ఈ హైవే నిర్మాణంతో బాడంగి మండలం మరింత విశాలమైన రహదారులతో కళకళలాడనుంది. అంతేకాకుండా, బాడంగిలో ఉన్న పాత విమానాశ్రయ రన్వేను సుమారు 1800 ఎకరాల విస్తీర్ణంలో నేవీకి చెందిన ఆయుధ నిల్వ కేంద్రం, శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమాలు వేగంగా అమలు జరుపుతూ, మండల కేంద్రం రూపు రేఖలను పూర్తిగా మార్చే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యాచరణలతో బొబ్బిలి గ్రోత్ సెంటర్ మరింత అభివృద్ధి చెందనుండగా, బాడంగి సహా మొత్తం నియోజకవర్గానికి మంచి రోజులు రానున్నాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## విద్యుదాఘాతంతో
# మూడు ఆవులు మృతి



**పాచిపెంట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :** మండలంలో గత రెండు రోజుల నుంచి ఈదురు గాలులతో భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కారణంగా విద్యుత్ స్తంభాలు ఎక్కడికక్కడ పడిపోవడంతో విద్యుత్ వైర్లు నేలకు వరగడంతో మేతకు వెళ్ళిన మూడు ఆవులు విద్యుత్ ఘాతుకానికి బలి అయ్యాయి. రైతు మట్టపర్తి సురేష్ కు చెందిన మూడు ఆవులు కనీసం రెండు లక్షల రూపాయలు ఖరీదు చేస్తావని విద్యుత్ ఘాతుకానికి మృతి చెందడంతో రెండు లక్షల రూపాయలు వరకు నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన మండలంలోని గోగాడ వలస సమీపం లో చోటు చేసుకుంది. గత మూడు రోజుల క్రితం వీసిన గాలులకు విద్యుత్ వైర్లు పడి ఉన్నాయి. ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నా పట్టించుకోలేదని రైతు మట్టపర్తి సురేష్ బోరున విలపిస్తున్నారు. ఈ సంఘటనపై సంబంధిత శాఖ అధికారులు దర్యాప్తు చేసి మృతి చెందిన మూడు ఆవులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు కోరారు.

# పారిశుధ్యంపై అలసత్వం వహిస్తే చర్యలు
## జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు



**పాచిపెంట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:** మండలంలో గల 29 గ్రామ పంచాయతీల పరిధిలో గల సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించి గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా లేని యెడల పారిశుధ్యం పై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు హెచ్చరించారు. మండల కేంద్రమైన పాచిపెంట లో బుధవారము చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం వద్ద కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ పంచాయతీ రాజ్ వారి ఆదేశములు మేరకు 15 మండలాల్లో అత్యధిక జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు యొక్క ఎస్ డబ్ల్యు పి సి షెడ్స్ పరిశీలించారు. కార్యదర్శిలు అందరు కూడా తగు సూచనలు అమలు చేయాలని సూచించారు. 1. పి ఆర్ వన్ యాప్ లో ప్రతిరోజు చెత్త సేకరణ వివరములు అప్లోడ్ చేయడము 2. పాచిపెంట మండలం నుండి ఐ వి ఆర్ యస్ కాల్స్కి ఎంపిక కాబడిన 14 గ్రామపంచాయతీలో కార్యదర్శులు గ్రామపంచాయతీలలో ప్రజలకు చెత్త సేకరణ మరియు పొడి చెత్త తడి చెత్త ప్రజల నుంచి సేకరించుటకు ప్రజలకు అవగాహన కల్పించడం 3. స్వర్ణ పంచాయతీలో ఇండ్ల వివరములు ప్యూరిఫికేషన్ చేయడం 4. గ్రామపంచాయతీ నుండి చెల్లించవలసిన గ్రంథాలయం ,స్పోర్ట్స్, మరియు ఫైర్ సెస్సులు ను చెల్లించే విధంగా తగ చర్యలు తీసుకొనడం. 5. క్లాత్ మిత్రాలకు చెల్లించవలసిన జీతములు మరియు కరెంటు చార్జీలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. డిపిఓ వెంట ఈ ఓ పి ఆర్ డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# 0 నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఈ కేవైసీ చేయించాలి: ఎంపీడీవో త్రివిక్రమారావు



**సీతానగరం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం 0 నుండి 6 సంవత్సరాల గల చిన్నారులకు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించాలని ..... ఎంపీడీవో త్రివిక్రమారావు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు ఈ మేరకు ఎంపీడీవో మాట్లాడుతూ. ఇప్పటివరకు మండలంలో ఈ కేవైసీ చేయని పిల్లలు మండలం లో 58మంది ఉన్నారనీ,వీరందరికీ లేట్ జనన ధృవ పత్రములు మంజూరు కొరకు సచివాలయంలో దరఖాస్తులు పెట్టించాలని . మన మండలంలో ఉన్న 58మంది పిల్లలకు పైన తెలిపిన సిబ్బంది అందరు కూడా రేపు మే రెండువ తారీఖు లోగా లేటు భర్త సర్టిఫికెట్లను సచివాలయంలో అప్లికేషన్స్ పెట్టించి, మే 18 వ తేదీ నాటికి 58 మంది పిల్లలందరికీ లేట్ జనన ధృవ పత్రములు జారీచేసి, మే 31 వ తేదీ నాటికి ఈ కేవైసీ ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు సచివాలయ. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాకవి శ్రీశ్రీకి ఘనమైన నివాళులు



**బొబ్బిలి ఏప్రిల్ 30: మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బుధవారం శ్రీరంగం శ్రీనివాసరావు జయంతి సభ వాసు జూనియర్ కాలేజి లో జరిపారు. ఈ సందర్భంగా విజయ గౌరి , రమణమూర్తి లు శ్రీ శ్రీ గురించి మానవుడే నా సంగీతం, మనుష్యుడే నా సందేశం అనడం ద్వారా అతనికి మనిషి మాత్రమే ముఖ్యం,ఏ దేశం వాడైనా అంటారు ఆయన అలజడి మా ఊపిరి ,ఆందోళన మా జీవితం, తిరుగుబాటు మా వేదాంతం అంటు పేదల పక్షాన నిలబడిన గొప్ప వ్యక్తి,మహాకవి తెలుగు సాహిత్యం తో అందరినీ ప్రభావితం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ దాసు,ఆనెం శ్రీనివాస్,శంబంగి శ్రీనివాస్, మల్లేశ్వరరావు,బ్రహ్మాజీ ,ప్రవీణ, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



**మెంటాడ ఏప్రిల్ 30: మేజర్ న్యూస్:** మెంటాడ స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించే క్రీడలు, చిత్రలేఖనం, చేతివ్రాత, యోగ ,మెడిటేషన్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవులలో విద్యార్థులు ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. సెలవు దినాలలో కూడా శిక్షణా శిబిరం నిర్వహిస్తూ విద్యార్థుల మానసిక శారీరక అభివృద్ధికి కృషి చేస్తునదుకు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, చిత్రలేఖన ఉపాధ్యాయుడు వెంకటరమణను ఆయన అభినందించారు.

# అకాల వర్షాలతో నువ్వు పంటకు నష్టం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్:**అకాల వర్షాలకు వేసవి నువ్వుల పంట పాడవుతుండడంతో కర్షకులు కలవర పడుతున్నారు. నువ్వు పంట చేతికందుతుందన్న దశలో పాడవుతోందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంట చేతి కందుతుందన్న సమయంలో అకాలవర్షాలు కారణంగా ఇటీవల కోతలు చేపట్టిన నువ్వు పంటను ఎండబెట్టే సమయంలో వర్షాలు కారణంగా కుళ్ళి పోతుందేమోనని అన్నదాతలు అంటున్నారు.రైతులు పండించిన పలు రకాల పంటల లోనువ్వు పంటకు పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ వస్తుంది. ఈఏడాది కొంతమేర నువ్వు పంటలు పండాయని రైతులు ఆనందిస్తున్న సమయంలో అకాల వర్షాలకు నువ్వు పంటలు కుళ్ళిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అకాల వర్షాలు కారణంగా ప్రస్తుతం కోసిన నువ్వుల పంటలపై టార్పాలిన్ లను కప్పారు.బుధవారం నువ్వు పంట నుంచి నువ్వులను వేరు చేసేందుకు రైతులు అరబెట్టారు.అయితే వర్షం కురవడంతో మరల కుప్పలుగా వేసి టార్పాలిన్లు కప్పారు.ఇలాగే వర్షాలు పడితే నువ్వుచేను ఎందుకు పనికి రాకుండా పోతుందని గరుగుబిల్లి, ఉద్దవోలు,పెద్దూరు,తదితర గ్రామాల రైతులు అంటున్నారు.ఏది ఏమై నప్పటికీ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రైతులు పండిస్తున్న పలు రకాలపంటలు చేతి కందుతున్న సమయంలో అకాల వర్షాలు కారణం గా నష్టాలను చవి చూడక తప్పడం లేదని పలువురు అంటున్నారు.

# 0 నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఈ కేవైసీ చేయించాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం 0 నుండి 6 సంవత్సరాల గల చిన్నారులకు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించాలని తాసిల్దార్ శేఖరం, ఎంపీడీవో సాల్మన్ రాజులు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలో ఈ కేవైసీ చేయని పిల్లలు మండలం లో 277 మంది ఉన్నారనీ,వీరందరికీ లేట్ జనన ధృవ పత్రములు మంజూరు కొరకు సచివాలయంలో దరఖాస్తులు పెట్టించాలని అన్నారు. మన మండలంలో ఉన్న 277మంది పిల్లలకు పైన తెలిపిన సిబ్బంది అందరు కూడా రేపు మే రెండువ తారీఖు లోగా లేటు భర్త సర్టిఫికెట్లను సచివాలయంలో అప్లికేషన్స్ పెట్టించి, మే 18 వ తేదీ నాటికి 277 మంది పిల్లలందరికీ లేట్ జనన ధృవ పత్రములు జారీచేసి, మే 31 వ తేదీ నాటికి ఈ కేవైసీ ని పూర్తి చేయాలని ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో రికి గాయాలు



**రామభద్రపురం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి కోవెల ఎదురుగా ఆగి ఉన్న లారీని బైక్ పై వెళ్తున్న సబ్బార్పు తాతబాబు 33 సంవత్సరాలు ఢీకొని తీవ్రగాయాలు అయినట్లు ఎస్సై వెలమల ప్రసాదరావు తెలిపారు వెంటనే స్పందించి ఎస్ఐ తన వాహనంలో బాడింగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు గాయాలు అయినా సబ్బార్పు తాతబాబుకుభార్య ఇద్దరు పిల్లలు కలరు

# మహిళలు పాలకులుగా ఉన్న దేశాల్లో మానవ ఋుఓభివృద్ధి అధికంగా వుంది

అక్కయ్యపాలెం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్

నవ జీవన వైతాళికులు పుస్తక ఆవిష్కరణమహిళలు అధికారంలో ఉన్న దేశాలలో మానవాభివృద్ధి సూచిక ఇతర దేశాల కంటే పైనే ఉందని యుపిఎస్సి పూర్వ చైర్మన్ ఆచార్య కె.ఎస్.చలం తెలిపారు. దీన్నిబట్టి పాలకులుగా పురుషులు కంటే మహిళలు బాగా రాణిస్తున్నారని అర్థమవుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో,శాంతి వసంతాలు రచయిత్రి రాజమ్ కృష్ణన్ రచించిన “నవ జీవన వైతాళికులు”పుస్తకావిష్కరణ సభ విశాఖ పౌర గ్రంథాలయంలో జరిగింది. ముఖ్యఅతిథి ఆచార్య కె.ఎస్.చలం పుస్తకావిష్కరణ చేసారు .అనంతరం ఆయన ప్రసంగిస్తూ సోషలిస్ట్ దేశాలలో స్త్రీలు పురుషులతో సమానంగా గౌరవం పొందుతున్నారన్నారు. మార్క్సిజం స్త్రీ,పురుష సమానత్వం అని ప్రవచించడమే కాకుండా కచ్చితంగా పాటిస్తున్నారు అన్నారు.1980 దశకంలో కమ్యూనిస్టు దేశంగా పోలాండ్ ఉన్నప్పుడు ఆ దేశంలో చదువుకునేందుకు వెళ్ళిన సమయంలో అక్కడ స్త్రీ ,పురుషులు ఒకే హాస్టల్ ఉండేదని గుర్తు చేశారు. దీనివల్ల మనకి తెలిసిందేంటంటే స్త్రీ పురుషుల్లో సమానత్వం అప్పటి నుంచే ఉండేదని అర్థమవుతుంది అన్నారు . మహిళలు పోరాడేది అస్తిత్వం కోసం కాదని వివక్షకు వ్యతిరేకంగానని గుర్తు చేశారు. పురుషుల ఎదుగుదల, వారి విజయాల్లో ఇద్దరు మహిళలు పాత్ర ఉంటుందన్నారు వారు తల్లి భార్య అని తెలిపారుబసు పోతన ఆహ్వానం పలికగా,సభాధ్యక్షులుగా ఉప్పల అప్పలరాజు స్వాగతోపన్యాసం చేసారు. ప్రముఖ సాహితీవేత్త నాటకకర్త పొలిమేర శెట్టి ఫ్రాన్సిస్ శ్రీ శ్రీ జయభేరి కవితను వినిపించారు.అరసం 90 సంవత్సరాలు



పూర్తి చేసుకున్న సందర్భంగా యస్.హనుమంతరావు అరసం చరిత్రను వినిపించారు. పుస్తక రచయితకు అభినందనలు.ప్రముఖ విమర్శకులు ఆచార్య చందు సుబ్బారావు మాట్లాడుతూ కవితా శైలిని విశ్లేషించారు.పుస్తక సమీక్ష చేస్తూ డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ దివంగత రాజమ్మ కృష్ణన్ అనుభవాలు, అభిప్రాయాలుతో పాటు గొప్ప అంశాలు ఇందులో ఉన్నాయన్నారుకె.సుధ అసిస్టెంట్ ప్రొఫెసర్, మాట్లాడుతూ,రాజమ్ కృష్ణన్ రష్యా లో విహరించి,తమ ఆలోచనలను పొందు పరిచారు అన్నారు. ఈ కార్యక్రమంలమానవహక్కుల వేదిక కార్యకర్త పోలిశెట్టి రామకృష్ణ ప్రముఖ కథారచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ డి.వి.సూర్యారావు, అడపా రామకృష్ణ అధ్యక్షులు విశాఖ రచయితల సంఘం ప్రముఖ రచ నీళ్ళుయిత బండి సత్యనారాయణ కథారచయిత మేడా మస్తాన్ రెడ్డి,పద్యకవి సిహెచ్ చిన సూర్యనారాయణ, రాధారాణి, పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## నర్సీపట్నంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ప్రారంభం



నర్సీపట్నం, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు మే 1 నుండి ప్రారంభమవుతాయని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఉదయం 6 గంటల నుండి 9గంటల వరకు, సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. 8 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు గల వారికి ఆయా క్రీడలలో శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ శిబిరంలో వుషు, బాక్సింగ్, టైక్వాండో, కరాటే, యోగ, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ తదితర క్రీడలలో శిక్షణ ఇవ్వనున్నట్లు అబ్బు తెలిపారు.

## పెన్షన్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి



రావికమతం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : మండలంలో గురువారం సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసామని ఎండిఓ కే వెంకన్న బాబు తెలిపారు. మండలంలో వివిధ కేటగిరీలో 12,971 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. మండలాన్ని 348 క్లస్టర్లుగా విభజించి పెన్షన్ పంపిణీ చేయాలని నిర్ణయించమ న్నారు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేనందున 272 మంది సిబ్బంది 348 క్లస్టర్ లోని పెన్షన్ పంపిణీ బాధ్యత అప్పగించమన్నారు., పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు, వీఆర్వోలు పెన్షన్ పంపిణీలో భాగస్వాములుగా తీసుకున్నామని ఆయన వివరించారు. సాధ్యమైనంత వరకు గురువారం మధ్యాహ్నం కి పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశామని ఎండిఓ తెలిపారు.

## డిసిసిబి వద్ద చలివేంద్రం ప్రారంభం



రావికమతం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ : మండల కేంద్రం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వద్ద బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవి తీవ్రత దృష్ట్యా బ్యాంకుకు వచ్చే వినియోగదారులతో పాటు వడ్డాది నుంచి నర్సీపట్నం రహదారిలో. వెళ్లే ప్రయాణికులు సౌకర్యార్థం చలివేంద్రాన్ని ప్రారంభించామని బ్రాంచ్ మేనేజర్ దుర్గాప్రసాద్ తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని బ్రాంచీల్లో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రాథమిక సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడ పైనుంచి జారిపడి సిఐఎస్ఎఫ్ జవాన్ మృతి



మునగపాక మే 1 మేజర్ న్యూస్ మండలంలో మల్లవరం పంచాయతీ శివారు గ్రామమైన అప్పికొండ వాని పాలెం గ్రామానికి చెందిన పూసల కృష్ణ(36) సిఐఎస్ఎఫ్ జవాన్ ప్రమాదవశాత్తు మేడ పైనుంచి జారిపడి మృతి చెందారు, కృష్ణ తన ఇంటి మేడపై మంగళవారం రాత్రి పిట్ట గోడపై కూర్చొని సెల్ ఫోన్ తో మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కాలుజారి మేడ పైనుంచి పడిపోయినాడు, వెంటనే కుటుంబ సభ్యులు అనకాపల్లి ఎన్టీఆర్ వంద పడకల హాస్పిటల్ తరలించి వైద్యం చేస్తుండగా మధ్యలో మృతి చెందారు, పూసల కృష్ణ జమ్ము కాశ్మీర్లో శ్రీనగర్లో ఎస్బిఐ జవాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు, ఇటీవల సెలవుపై తన స్వగ్రామానికి వచ్చాడు, మృతుడు కృష్ణకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు, కృష్ణ అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు,కృష్ణ మృతి తో గ్రామంలో విషాద ఛాయలు అల్లుకున్నాయి,స్థానిక ఎస్సై పి ప్రసాదరావు, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష,కార్యదర్శులు ఎన్నిక



మునగపాక మే 1 మేజర్ న్యూస్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికలు సజావుగా సాగుతు న్నాయి, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షునిగా దాడి శివ, కార్యదర్శిగా కాండ్రేగుల భాగ్యరాజు, మూలపేటలో పెంటకోట మహేశ్వరరావు, కొలుసు వెంకట అప్పారావు, తోటాడ పొ లమరశెట్టి మురళీకృష్ణ,ఆళ్ళ సాంబశివరావు, టి సరస పల్లి బీసెట్టి గణేశ్వరరావు, పంటి బోయిన రమణ, ఉమ్మలాడలో మొల్లేటి నారాయణరావు, ఆడారి నూక నాయుడు లను గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులుగా, మిగతా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కమిటీ సభ్యులు ప్రమాణం చేయించారు, నూతన కమిటీలను దొడ్డి శ్రీనివాసరావు, పెంటకోట విజయ్, మల్ల వరహా నర్సింగరావు, సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి అప్పలరాజు,ఆడారి ఆనందసన్యాసినాయుడు, గోసాల గోవింద, పోలమర శెట్టి మురళి నూకాలయ్య తదితరులు అభినందించారు

## ఉపాధి హామీ పనులతో గ్రామాల అభివృద్ధి



మునగపాక మే 1 మేజర్ న్యూస్ మండలంలో టి సరస పల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధి చెందుతాయని మండల టిడిపి జనసేన అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం లు అన్నారు, బుధవారం ఎన్ ఆర్ జి ఎస్ పనులను సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి చేతుల మీదుగా పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనర్జిస్ నిదులు ద్వారా గ్రామాల్లో సిసి రోడ్లు, గోకులం షెడ్లు, రైతుల కమతాలకు వెళ్లే గ్రావెల్ రోడ్లు వేస్తున్నారని అన్నారు,ఈ కార్యక్రమం లో మద్దాల దొరమనాయుడు, పోలమర శెట్టి నవీన్, పలమర శెట్టి రూప వీర గణేష్,బాలు,రంగాల శ్రీనివాసరావు, రమణ, తదితరులు పాల్గొన్నారు

## ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ దిశగా అడుగులు వేయండి



రావికమతం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: వ్యవసాయ సాగులో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని ఎచ్చర్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రచన తదితరులు తెలిపారు. మండలంలో మచ్చవానిపాలెం లో బుధవారం ఆధునిక వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ ల పై రైతులకు అవగాహన కల్పించారు. అనాదిగా వస్తున్న పద్ధతిలో వ్యవసాయం సాగు చేయడం గిట్టుబాటు కాదు అన్నారు. భూమి దున్నడం నుంచి నూర్పుడి వరకు వివిధ రకాల ఆధునికరణ యంత్రాలు ప్రస్తుతం శాస్త్రవేత్తలు కనుగొన్నారని తెలిపారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. వివిధ రకాల పండ్ల తోటలు, లో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకోవడం వలన నీరు ఆదా అవుతుందన్నారు.. అటవీ జంతువుల నుంచి పంటలు కాపాడుకునేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### ఆధునిక కాలంలో దళితులపై
## దాడులు హేయమైన చర్య



దేవరాపల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య దేశంలో, ఆధునిక కాలంలో దళితులపై దాడులు, వెలివేతలు హేయమైన చర్య అని, దేశంలో దళితులపై దాడులు నేటికీ కొనసాగడం భారత రాజ్యాంగాన్ని హక్కులను కాలరాయడమేనని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి రొప్పల రాజు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తరప్రదేశలో దళిత యువకులపై జరిగిన దాడి ప్రజాస్వామ్య దేశం సిగ్గు పడే విధంగా ఉందని ఆయన విమర్శించారు. భారతదేశం అన్ని రంగాల్లో దూసుకెళు తుందని గొప్పలు చెప్పే నేతలకు మతచాందస్ వాదులకు కుల వ్యవస్థ లేదని చాటుకునే మేధావులకు ఇటువంటి దాడులు కంటికి కనిపించలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో కులం అనే ఉగ్రవాదం అంతరించినప్పుడే దళితులకు పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభిస్తాయి అన్నారు. ఇటువంటి సంఘటనను ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాలని అన్నారు. దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించి భారత రాజ్యాంగంలోని హక్కులను కాపాడాలని కోరారు. ఇటువంటి సంఘటనను పునరావృతం కాకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో దళితులను వెలివేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు కార్లి సాయి, అప్పలరాజు, వనం శ్రీనివాసరావు, శ్రీరామ్, సాలాపు రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టికి అడుగులు

**జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి**



కశింకోట, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్‌బీ

చెత్త నుంచి సంపద సృష్టికి అడుగులు పడుతున్నాయని జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి అన్నారు. మండల కేంద్రమైన కశింకోట గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి చెత్త నుంచి సంపద కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిరీషారాణి మాట్లాడుతూ పల్లెల్లో సంపూర్ణ పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇంటింటా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పంచాయతీలు మరింత ఆదాయం పొందేలా కార్యాచరణ ఉంటుందన్నారు. కశింకోట గ్రామంలో సంపద కేంద్రం జిల్లాలోనే ఆదర్శంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి ప్రజా చైతన్యం తోడైతే పల్లెల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం నిర్వహణ సాధ్యమని శిరీషారాణి పేర్కొన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి దానిలో తడి చెత్తను పంచాయతీ సిబ్బందికి అందజేస్తే దాన్ని సంపద కేంద్రానికి తరలించి అక్కడ సేంద్రియ ఎరువు తయారీకి వినియోగిస్తారన్నారు. దీన్ని విక్రయించడం ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరి అభివృద్ధి పనుల నిర్వహణకు ఉపయోగపడుతుందన్నారు.

# ఏపీపీఎస్సీ మెయిన్స్ షెడ్యూలు మార్చాలి...

**జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత..**



శ్రీకాకుళం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ :మే మొదటి వారంలో జరగనున్న ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షల షెడ్యూలును మార్చాలని అఖిలభారత యువజన సమాఖ్య ) రాష్ట్ర అధ్యక్షులు ఎం. యుగంధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గారికి వినతిపత్రం అందజేశారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులపై విద్యాపరమైన, భావోద్వేగ ఒత్తిడిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అధికారిక యూపీఎస్ సీ క్యాలెండర్ ప్రకారం, ప్రిలిమినరీ పరీక్ష మే 25న, మెయిన్ పరీక్ష ఆగస్టు చివరి వారంలో నిర్వహిస్తారని తెలిపారు. ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులలో చాలా మంది సివిల్ సర్వీసెస్ పరీక్షపై దృష్టి పెడతారన్నారు. ఈ సమయంలో ఏపీపీఎస్సీ మెయిన్స్ కు , యూపీఎస్సీ ప్రిలిమ్స్ కు మధ్య 15 రోజుల వ్యత్యాసం ఉందన్నారు. ఈ రెండు పరీక్షలకు సిలబస్ విభిన్నంగా ఉంటుందని, అతి తక్కువ సమయంలో అటు ఏపీపీఎస్సీ, ఇటు యూపీఎస్సీ పరీక్షలకు పోటీపడటం చాలా అరుదైన విషయమనిచెప్పారు. ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్ష విశ్లేషణాత్మక రచన, వివరణాత్మక కంటెంట్, చరిత్ర, భౌగోళికం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు, కరెంట్ అఫైర్స్ ఆంధ్రప్రదేశ్-నిర్దిష్ట విషయాలతో లోతైన అవగాహనతో రూపొందిస్తారన్నారు. దీనికి విరుద్ధంగా యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షకు బహుళ ఎంపిక ప్రశ్నలు (ఎంసీక్యూస్), సమయ నిర్వహణ, ఆబ్జెక్టివ్-శైలి తయారీకి సంబంధించిన స్థిరమైన అభ్యాసం అవసరమన్నారు. ఇది విద్యా ఒత్తిడి, పనితీరు క్షీణతను పరిశీలిస్తుందని తెలిపారు. ఫార్మాట్లలో వ్యత్యాసం, పరీక్షల మధ్య తక్కువ అంతరం కారణంగా, విద్యార్థులు అధిక ఒత్తిడిని ఎదుర్కొంటారని అన్నారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్ జాతీయ పరిధిలో షెడ్యూలును రూపొందిస్తారన్నారు. దీంతో ఏపీపీఎస్సీ మెయిన్స్ను ఈ ఏడాది సెప్టెంబరు/అక్టోబరుకు వాయిదా వేయడం వలన ఆశావాదులు మొదట యూపీఎస్సీ ప్రిలిమ్స్, మెయిన్స్పై దృష్టి పెట్టడానికి సాధ్యమవుతుందని సూచించారు. రాష్ట్రం నుంచి అత్యధికంగా విద్యార్థులు రెండు పరీక్షలపైనా సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. తద్వారా జాతీయ సేవలలో రాష్ట్ర ప్రాతినిధ్యం పెరుగుతుందని, ప్రతిష్ఠాత్మకమైన రెండు పరీక్షలలో బాగా రాణించడానికి అభ్యర్థులకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్, ఏఐవైఎఫ్ టౌన్ నాయకులు వై. వేణు తదితరులు పాల్గొన్నారు ...

# కొత్తూరు తహసీల్దార్ గా బాలకృష్ణ



కొత్తూరు ఏప్రిల్ 30(మేజర్ న్యూస్) కొత్తూరు తహసీల్దార్ గా కొప్పర బాలకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లా లో నిర్వహించిన తహసీల్దార్ల బదిలీ లో హిరమండలం డెప్యూటీ తహసీల్దార్ గాపనిచేసిన బాలకృష్ణ ను పదోన్నతి పై కొత్తూరు తహసీల్దార్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు తహసీల్దార్ గా పని చేసిన రవిచంద్ర కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు. గతంలో బాలకృష్ణ కార్యాలయం సూపరిండెంట్ గా పనిచేశారు. ఈయన హిరమండలం లో డెప్యూటీ తహసీల్దార్ గా పనిచేశారు. ఇంతవరకు తహసీల్దార్ గా పనిచేసిన రవిచంద్ర పై అనేక అవినీతి ఆరోపణలు వెలుగు లోనికి వచ్చాయి. రవిచంద్ర పై వచ్చిన అవినీతి అక్రమాలు పత్రికల లో ప్రముఖంగా వెలుగు లోనికి వచ్చాయి. దీనికి తోడు సోషల్ మీడియా లో వెలుగు లోనికి రావడం తో రవిచంద్ర బదిలీ అనివార్యమైనట్లు సమాచారం. ముఖ్యంగా కర్లెమ్మ రెవిన్యూ లో నిర్వహించిన సర్వే లో చోటు చేసుకొన్న అక్రమాలు పరిష్కరించడం లో నిర్లక్ష్యం వహించారని వచ్చిన ఆరోపణలు పై రవిచంద్ర పై బదిలీ వేటు పడినట్లు సమసచారం

## అందరి సహకారంతో వైభవంగా శ్రీ వెంకన్న కళ్యాణోత్సవాలు.



అరకులోయ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:అందరి సహాయ, సహకారాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలను నిర్వహించనున్నట్లు స్థానిక వెంకన్న ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్,పెదలబుడు మేజరు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవోపేతంగా నిర్వహించనున్నామన్నారు. గతానికి భిన్నంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మే నెల 8,9, 10వ తేదీల్లో వరుసగా మూడు రోజులపాటు శ్రీ వెంకన్న కళ్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఉత్సవాలకు అతి తక్కువ సమయం ఉన్నందున ఏర్పాట్లను ముమ్మరం చేశామన్నారు. భారీ వ్యయంతో శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలను నిర్వహించనున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి విరాళాలిచ్చి ఉత్సవాల విజయవంతానికి సహకారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలను పురస్కరించుకొని అరకులోయ పట్టణాన్ని విద్యుత్ కాంతులతో నింపుతున్నామన్నారు. శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలకు రాష్ట్ర మంత్రివర్యులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు,ప్రభుత్వ ఉన్నతాధికారులను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు పెట్టెలి.దాసుబాబు తెలిపారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల కమిటీ చైర్మన్ సివేరి.బాలకృష్ణ మాట్లాడుతూ శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాల జయప్రదానికి పాత్రికేయుల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని ముందుకు సాగుతున్నామన్నారు. ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలు జరిగే మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాల కమిటీ కార్యనిర్వాహక సభ్యులు కొర్రా.కామేశ్వర రావు,పాంగి. అప్పన్న దొర, కిల్లో.నాగరాజు, పైడి రాజు మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను పగడ్బందీగా చేశామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను ఎక్కడికక్కడ స్వచ్ఛ సేవకులను నియమించినట్టు వారు చెప్పారు. వాలంటీర్లు అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ ఎవరికీ ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటారని కామేశ్వరరావు,అప్పన్న దొర, నాగరాజు,పైడిరాజు తెలిపారు

# స్త్రీలు రక్తదానం చేసి, అందరిలో స్ఫూర్తినింపారు

**- డిసిసిబి అధికార బృందం**

**- మేముసైతం రక్తదానంలో కేంద్ర సహకార బ్యాంక్ ఉద్యోగులు**



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:

ఇంటర్నేషనల్ కో–ఆపరేటివ్ ఇయర్ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్ర సహకారంతో నిర్వహించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఉద్యోగులు, సహకార సంఘముల ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేశారని, పురుషులకు ధీటుగా, స్త్రీలు ముందుకువచ్చి రక్తదానంచేసి అందరిలో స్ఫూర్తినింపారని బ్యాంకు అధికారులు తెలిపారు. ముఖ్యంగా నగరంలో రక్త కొరతకారణంగా, ఒక మంచి కార్యక్రమం చెయ్యాలనే ఉద్దేశ్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు. రెడ్ క్రాస్ సెక్రటరీ బలివాడ. మల్లేశ్వర రావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ కో–ఆపరేటివ్ ఇయర్ సందర్భంగా రక్తదానం చెయ్యటం హర్షణీయమని, వేసవిలో రక్తనిల్వాలు తక్కువ ఉంటాయని, సామాజిక బాధ్యతతో ఆలోచించి రక్తదానం చెయ్యటయేకాకుండా, స్త్రీలు కూడా మానవతా దృక్పథంతో అలోచించి రక్తదానంచెయ్యటం మాటలకందని విషయమన్నారు. ఇప్పటి వరకు సుమారు వంద మంది ఉద్యోగులు రక్తదానం చేశారని రెడ్ క్రాస్ తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధికార ఉద్యోగులు, రక్తదాతలు, రెడ్ క్రాస్ జాతీయ యువజన అవార్డ్స్ గ్రహీత పెంకి. చైతన్య, పీఆర్వో సత్యన్నారాయణ, శాశ్వత సభ్యులు బి. చిన్మయ రావు, ఎపిఆర్వో నంది. ఉమా శంకర్, బి. జగదీశ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# సింహాచలం దుర్ఘటన కలిచివేసింది

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:

విశాఖపట్నం జిల్లా వరహాల లక్ష్మీ నరసింహా స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులపై గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని, బాధాకరమని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మృతి చెందిన ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ ప్రాంతంలో బలమైన రక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకుఆదేశించారు. జిల్లాలో కలెక్టర్ , ఎస్పీ తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. మృతుల కుటుంబాలకు అండగా మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 25 లక్షల రూపాయలు, గాయపడిన వారికి రూ. 3 లక్షలు పరిహారాన్నిప్రకటిం చడంజరిగిందన్నారు. ప్రమాద ఘటనపై ముగ్గురు సభ్యులకమిటీతో విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు.

## అకాల వర్షాలకు మునిగి పోయిన దొంకాడ ఎస్.సీ కాలనీ



న క్క వ ల్లి : న క్క వ ల్లి మండలం,దొంకాడ ఎస్ సీ కాలనీ బుధవారం సాయంత్రం వచ్చిన అకాల వర్షానికి డ్రైనేజీ కాలువలు పూడిక పోవడం వలన నీరు బయటకు పోయే మార్గం లేక ఎస్.సీ కాలనీ లో ఇళ్ళల్లో కి నీరు పోవడం తో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆ వీధులన్నీ నీరు తో మునిగి పోయాయి. దీని కారణంగా కాలనీ వాసుల తీవ్రంగా ఇబ్బం దులు పడుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన సిపిఎం నాయకులు వెంటనే అధికారులు స్పందించి నీరు పోయే మార్గం చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం. రాజేష్ , నాయకులు యూ. ఆనందరావు,ఎన్. సత్యనారాయణ, నాని బాబు,లోవరాజు తదితరులు కోరారు.

# వెంకన్నను దర్శించుకున్న శ్రీకాంత్



మెలియాపుట్టి... ఏప్రిల్ 30.. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామిదేవాలయాన్ని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మామిడి శ్రీకాంత్ కు రిటైర్డ్ జడ్జి ఎన్ని డిల్లీశ్వరరావు దుస్సాలువుతో ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు లింగాల సంజీవరావు,ఘనశ్యాం, గణేష్ ప్రధాన్,యు. రవి, ఉర్లాన ఋషి,తేజరావు ,శ్రీను, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## శ్రామికులే అభివృద్ధిలో అసల్కైన భాగస్వాములు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: శ్రామికులే అభివృద్ధిలో అసల్కైన భాగస్వాములని, ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మండలం నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రామికులే అభివృద్ధిలో అసల్కైన భాగస్వాములని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం వారి అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రమ వల్లే సమస్త సంపదలు సమకూరుతాయని చెప్పారు. వారికి శుభం చేకూరాలని మనసారాఆకాంక్షిస్తున్నట్లు ఆయన ప్రకటనలో తెలిపారు.

## కనీస జాగ్రత్తలతో వడదెబ్బ నుంచి ఉపశమనం



నక్కపల్లి, ఏప్రిల్ 30 వేసవిలో ఎండతీవ్రత, వడదెబ్బ తలకుండా పిల్లల నుంచి పెద్దల వరకూ కనీస జాగ్రత్తలు తీసుకోవాలని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కె. రఘు సూచించారు. బుధవారం వేంపాడు ఆయుష్ ఆస్పత్రిలో పలువురు రోగులకు ఎండ తీవ్రత, వ డదెబ్బ తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. పిల్లల నుంచి పె ద్దల వరకూ ప్రతీరోజు పల్చని కాటన్ దుస్తులను ధరించాలని, తలకు టోపీ ధరించి, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్, కొబ్బరినీరు తాగాలని సూచించారు. తల తిరగడం, విపరీతమైన తలనొప్పి, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్ లేదా అపస్మారక స్థితి వడదెబ్బ లక్షణాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని చల్లని నీడ వున్న ప్రదేశానికి తీసుకెళ్లి, శరీరమంతా తడిగుడ్డతో తుడవాలన్నారు. మరో రెండు నెలలు బయటకు వెళ్లేటప్పుడు గొడుగులు తీసుకెళ్లాలని, నలుపురంగు వస్త్రాలు, దలసరి వస్త్రాలు ధరించకూడదన్నారు. వడదెబ్బ లక్షణాలున్నప్పుడు స్థానికంగా వున్న ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడం మంచిదని డాక్టర్ రఘు సూచించారు.

## జిమ్నాస్టిక్ కోచ్ గా గిరిజన యువకుడు



మెళియాపుట్టి ..

ఏప్రిల్ 30.. మేజర్ న్యూస్...

జిమ్నాస్టిక్ కోచ్ గా గిరిజన యువకుడు బుధవారం నియమితులయ్యారు. అస్సాం బార్డర్ సెక్యూరిటి ఫోర్స్ లో స్పోర్ట్స్ విభాగంలో సుమారు పదేళ్ళ క్రితం ఉద్యోగం చేస్తున్నారు. మెలియాపుట్టి మండలంలోని బందపల్లి కాలనీ గ్రామానికి చెందిన సవర రామారావు గిరిజన యువకుడుని జిమ్నాస్టిక్ విభాగంలో కోచ్ గా నియమిస్తున్నట్టు బిఎస్ఎఫ్ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఆయనకు కుటుంబ సభ్యులు ,మిత్రులు ,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## బాలికల సంరక్షణ అందరి బాధ్యత



మెళియాపుట్టి . ఏప్రిల్ 30.. మేజర్ న్యూస్.... బాల్య వివాహాలను నిర్మూలించాలని ఐ .సి .డి. ఎస్ పిఓ. విమల రాణి కోరారు .బుధవారం మెలియాపుట్టి మండలంలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాల యంలో కిషోర వికాసం శిక్షణ కార్యక్రమంను పనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాలని, బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు,సైబర్ నేరాలు,మహిళలు,బాలికల పై అత్యాచారాలు,భృణ హత్యలు తదితర అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే మే 02 తేదీ నుంచి జూన్ 10 తేదీ వరకు వేసవిలో కిశోర వికాసం పై ప్రత్యేక ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సింహాచలం ఘటన బాధాకరం..

**మృతులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్న - కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.**



శ్రీకాకుళం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:

సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డులో జరిగిన దుర్ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి గోడకూలి తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం అని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్లో మాట్లాడి ఘటన పై మరిన్ని వివరాలు తెలుసుకుని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను కోరారు. కలెక్టర్, మంత్రి అనిత, సహచర మంత్రులు కూడ తక్షణమే చేరుకుని సహాయక చర్యల పర్యవేక్షిస్తున్నారని, బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని తెలిపారు.

## మనస్తాపంతో పురుగుల మందు తాగి మహిళ మృతి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామానికి చెందిన పినిమింటి లక్ష్మి (37) చీమలమందు తాగి బుధవారం శ్రీకాకుళం రిమ్స్‌లో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మృతురాలు లక్ష్మి భర్త పినిమింటి రామారావు రోజు మద్యం సేవించి భార్య, పిల్లలతో గొడవలు పడేవాడు. మృతురాలు లక్ష్మి ఇంట్లో దాచిపెట్టిన డబ్బులను ఈనెల 27వ తీసుకుపోయి ఫుల్‌గా రోజంతా తాగి సాయంత్రం ఇంటికి వచ్చి గొడవకు దిగడంతో మనస్థాపం గురై లక్ష్మి ఇంట్లో ఉన్న చీమల మందును నీటిలో కలుపుకొని తాగింది. ఈ విషయం తెలుసుకున్న చుట్టుపక్క ఇట్లు వారు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం లక్ష్మి మృతి చెందింది. మృతురాలుకు కుమార్తె జగదీశ్వరి, కుమారుడు శ్యామ్‌లు ఉన్నారు.

## బాల్య వివాహాల నిరోధానికి కమిటీలు



కొత్తూరు ఏప్రిల్ 30(మేజర్ న్యూస్) బాల్యవివాహాలు నిరోధానికి గ్రామస్థాయి కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఐసిడియస్ ప్రాజక్ట్ అధికారిణి విమలకుమారి అన్నారు.కిషోర్ బాలల తో గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే ఆరోగ్యం, ఆహార అలవాట్లు తో పాటు బాలికా విద్య పెరుగుతుందని ఆమె అన్నారు.బాల్యంలో విద్యపై శ్రద్ధ చూపితే వారి భవిష్యత్ బంగారు బాట గా నిలిచే అవకాశాలు ఎక్కువ ఉంటాయని అన్నారు. బుధవారం పాతపట్నం బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కొత్తూరు ఐసిడియస్ ప్రాజక్ట్ సయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఆమె ఈ విధంగా అన్నారు. బాల్య వివాహాల నిరోధక మండల కమిటీ సభ్యులు డీ జగన్నాధం మాట్లాడుతూ బాల్యం లో ఆడపిల్లలకు వివాహం జరిపిస్తే పుట్టిన పిల్లలలో రోగనిరోధక శక్తి తగ్గి అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఎక్కువ గా ఉంటాయని, అందువల్ల ప్రభుత్వం నిర్దేశించిన వయస్సుకు వివాహం జరిపించాలని అన్నారు.బాల్య వివాహలు వలన వేగంగా వృద్ధాప్యం వస్తుందని అన్నారు. అందువల్ల బాల్య వివాహలు నిరోధానికి ఏర్పాటు చేసిన కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎ యన్ యం లు, అంగన్వాడీ కార్యకర్తలు ,ఆశా వర్కర్లు, సచివాలయం డబ్ల్యూ పి యస్ లు, వెలుగు వి ఓ లు, అంగన్వాడీ సూపర్ వైజర్లు యం గౌసియా బేగం, వై ఈశ్వరి , తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణ పై పాత్రికేయుల సుదీర్ఘ చర్చ



అరకులోయ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: అరకులోయ ప్రెస్ క్లబ్ ఎట్టకేలకు బుధవారం అత్యవసరంగా సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించింది.ఈ ప్రెస్ క్లబ్ పరిధిలోకి వచ్చే అనంతగిరి, అరకులోయ,డుంబ్రిగుడ మండలాలకు చెందిన పాత్రికేయుల పనితీరును మెరుగుపరచడంలో భాగంగా అరకులోయ ప్రెస్ క్లబ్ కార్యవర్గం స్థానిక అక్షయ్ ఎన్ ప్రైవేటు హెూటల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. రాష్ట్ర,జిల్లా ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకుల సలహాలు,సూచనలను పరిగణలోకి తీసుకొని తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో పాత్రికేయులు వ్యవహరించిన తీరుతన్నులపై ప్రెస్ క్లబ్ క్షుణంగా చర్చించి పలు తీర్మానాలు చేసింది.ఈ సందర్భంగా అరకులోయ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆర్.రవి మాట్లాడుతూ తాజాగా అనకాపల్లిలో జరిగిన ఏపీయూడబ్ల్యూజే జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర, జిల్లా ఏపీడబ్ల్యూజే సీనియర్ నాయకులు ప్రస్తావించిన అంశాలను వివరించి అప్రమత్తం చేశారు.అరకు లోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్బీ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి సమాజంలో దిగజారిపోతున్న పాత్రికేయుల విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు.ప్రస్తుత సమాజంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమైందని,అయితే పాత్రికేయుల నడవడికల్లో పెను మార్పులు సంభవించడంతో విలువలు తగ్గిపోయినట్టు ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న పాత్రికేయుల పనితీరులో మార్పు వచ్చిన నాడే అవినీతి,అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆయన చెప్పారు. పాత్రికేయులు సమాజ శ్రేయస్సు కోసం,సామాజిక సమస్యల పరిష్కారం కోసం పనిచేయకుండా స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తే సమాజం భ్రష్టు పట్టడం ఖాయమని ఎల్బీ. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు దుర్యా.గోవర్ధన్,కాపుగంటి. హరి,కొల్లా,రమేష్ బాబు, సుంకరి.ఆనంద్ రావు,బారికి. కొండ,దురియా.ప్రశాంత్, భీమన్న,షేక్ అబ్దుల్ రెహమాన్,డేవిడ్,ఒలేసి.సంజీవ్ కుమార్,ప్రభ లక్ష్మణ్, కిషోర్ కుమార్, అనిల్,ధనుంజయ్ చంటి,ప్రణీత్,పైడిరాజు, భూపతి లెనిన్ రాజు,లక్ష్మణ్ తదితరులు తమదైన శైలిలో ప్రసంగించారు.అనంతరం అరకులోయ ప్రెస్ క్లబ్ విందు ఏర్పాటు చేసింది.

# ప్రోటోకాల్ ఉల్లంఘనపై మున్సిపల్ చైర్మన్ గిరిబాబు కు కోపం వచ్చింది.

### కౌన్సిల్ సమావేశం అర్ధాంతరంగా వాయిదా.



పలాస,ఏప్రిల్ 30,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయ భవనంలో మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం జరిగింది.సమావేశం మొదలై కనీసం అరగంట కాలం కూడా జరగకుండా అర్ధాంతంగా వాయిదా పడింది. ఇందుకు కారణం పురపాలక సంఘ ప్రథమ పౌరుడు గా తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ కమిషనర్ ప్రోటోకాల్ ఉల్లంఘించి తనను అవమానించారిని చైర్మను కు కోపం రావడంతో సమావేశాన్ని అర్ధాంతంగా వాయిదా వేసి వెళ్లిపోయారు. వివరాలలోనికి వెళితే సమావేశం ప్రారంభంలో చైర్మన్ తాగునీటి సమస్యపై ప్రారంభ ఉపన్యాసం చేశారు.అనంతరం బోర్లు, పవర్ బోర్ లు ఏర్పాట్లు అంశంపై చర్చ జరుగుతున్న నేపద్యంలో చైర్మన్ గిరిబాబు ఒక్కసారిగా మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న 26వ వార్డులో ఇటీవల పవర్ బోరు ను కమీషనర్ తోపాటు అవార్డు కు చెందిన కౌన్సిలర్ తో శంకుస్థాపన చేసుకున్నారని,కనీసం ఈ విషయంలో తనకు సమాచారం కూడా లేదని, కమీషనరే ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే ఇక తానెందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషనర్ ఇటీవల కాలంలో ప్రోటోకాల్ పాటించకుండా పలు కార్యక్రమాలు చేపడుతున్నారని,అటువంటి అప్పుడు 31 మంది కౌన్సిలర్లుకు,అధికారులుకు పిలిపించుకొని సమావేశాలు నిర్వహించాల్సిన అవసరం తమకేమి ఉందని,కమీషనర్ ఏక పక్ష నిర్ణయం తో పాలన సాగించుకోవాలని హితవు పలుకుతూ సమావేశం వాయిదా వేస్తున్నానని,అవేశంగా సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.దీనితో వైకాపా,టిడిపి కౌన్సిలర్లు కూడా ఒకసారి వాయిదా పడిన తీరుపై సమావేశం జరిగే అవకాశాలు లేవని భావించి అందరూ సమావేశం నుంచి వెళ్లిపోయారు.అంతకు ముందు ప్రారంభ ఉపన్యాసంలో చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ సుజలదార నుంచి మున్సిపాలిటీకి నీరు అందించేందుకు రెండు రోజుల క్రితం ట్రైల్ రన్ కూడా వేయడం జరిగిందన్నారు.ఈ పథకం ద్వారా ఇకపై నిరంతరంగా ప్రతీ ఇంటికి రోజుకు రెండు గంటల సమయం నీరు సరఫరా చేయడం జరుగుతుందని,దీనితో మున్సిపాలిటీలో 95 శాతం నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.అనంతరం అభివద్ధి పనులపై చర్చలో భాగంగా బోర్లు, పవర్ బోర్ లు ఏర్పాటు విషయంలో కౌన్సిలర్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ బోర్లు ఏర్పాటు విషయంలో ఎస్టిమేషన్ కాస్ట్ కన్నా బమ్మిడి రామక్రిష్ణ అనే కాంట్రాక్టర్ 12 శాతం తక్కువకు టెండర్ వేశారని, ఎలా సాద్యమవుతుందని ప్రశ్నించారు.గతంలో ఆయన పలు పనులు చేపట్టకుండా అర్ధాంతరంగా విడిచిపెట్టి వెళ్లిపోయారని,ఆయనకు సమయం కేటాయించి పనులు అప్పగించాలని సూచించారు. దీనిపై చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ ఆ కాంట్రాక్టర్ గత పరిస్థితి మనకు తెలిసిందేనని, 12 శాతం తక్కువకు ఎలా వేయగలరని,ఒకటి,రెండు వేసి మిగిలినవి వదిలేస్తారని అందుకు ఈ అంశం వాయిదా పెట్టడం జరుగుతుందన్నారు.దీనిపై కౌన్సిలర్లు గురిటి సూర్యనారాయణ,దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ అంశం వేసవిలో తాగునీటి సంభందించిందని దీనిని వాయిదా వేస్తే మరో నెల పడుతుందని అలా కాకుండా కాంట్రాక్టర్ కు పిలిపించి నిర్ణీత సమయం కేటాయించి పనులు కేటాయించడం మంచిదని,అలా కాకుండా వాయిదా వేయడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు.దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ ఈ పరిస్థితిలో 4,5 వందలు అడుగులు బోరు కొట్టకపోతే కాని ఫలితం ఉండదని కాంట్రాక్టర్లు 150, 200 అడుగులు కొడితే ఫలితం ఉండదని, దీనిపై ఇంజనీరింగ్ సిబ్బంది కాంట్రాక్టర్లతో 500 లోతు వరకు బోరు కొట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ప్రోటోకాల్ ఉల్లంఘన వివాదంపై సమావేశం వాయిదాపడింది. అనంతరం చైర్మన్ బల్ల గిరిబాబు తన చాంబర్లో మాట్లాడుతూ ప్రస్తుతం మున్సిపాలిటీలో చైర్మన్ కు తెలియకుండా కమీషనర్ అంతా ఏకచత్రాధిపతిగా పనులు,వాటి బిల్లులు ఇవ్వడంజరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అండ ఉందని కమీషనర్ తనకు అవమానపరిచే విదంగా చర్యలు చేపట్టడం వల్ల నేడు సమావేశాన్ని బాయ్ కట్ చేశానన్నారు.రానున్న కాలంలో కూడా అధికారులు తీరును పరిశీలించిన మేరకు తాను నడుచుకుంటానన్నారు.లేదంటే అధికార పార్టీ అండ ఉందని భావిస్తున్న కమీషనర్ పాలన కొనసాగించాలని చెప్పారు.అధికారులు చర్యలు బట్టే పాలనసాగుతుందని లేదంటే ఇలానే ప్రతీ సమావేశం వాయిదా పడుతునే ఉంటుందన్నారు. సమావేశం వాయిదా పడిన సందర్బంగా అంజెండా అంశాలపై రద్దు అవుతుందని,మరో సమావేశంలో చర్చలకు వస్తాయని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సనపల సింహాచలం,బెల్లాల శ్రీనివాసరావు,కర్రి మాధవరావు,పప్పల ప్రసాద్ రెడ్డి, పిచ్చుక అజయ్ కుమార్, శిష్టు బృందావతి,అంబటి మాధురి,డొక్కరి తులసి,డిక్కల ఆనందరావు, దువ్వాడ సత్యవతి,బోర.చంద్రకళ, మల్లా.ఆషారాణి కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్, సుజాత త్యాడి తోపాటు పురపాల సంఘ సిబ్బంది విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దేవరాపల్లిలో సత్యసాయి పల్లకి ఊరేగింపు



దేవరాపల్లి, ఏప్రిల్ 30, ( మేజర్ న్యూస్) : సాయి నామస్మరణంతో సత్య సాయి పల్లకి ఊరేగింపు మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మండల కేంద్రమైన దేవరాపల్లి లోని సత్య సాయి ధ్యాన మందిరం ప్రారంభోత్సవ సందర్భంగా బుధవారం రాత్రి దేవరాపల్లి రామాలయం దగ్గర నుంచి మహేశ్వరి థియేటర్ వరకు అక్కడినుంచి నూతనంగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సత్యసాయి ధ్యాన మందిరం వరకు సత్య సాయి, షిరిడి సాయి బాబా చిత్రపటాలను సాయి నామస్మరణలతో భజన చేస్తూ పాటలు పాడుతూ ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ సిహెచ్ వి రవిశంకర్, శంకర్రావు, ప్రభాకర్, పెంటారావు, మూర్తి, రమామణి, లలిత ప్రసాద్, తోట ప్రసాద్, మూర్తి, అప్పారావు, అధిక సంఖ్యలో సత్య సాయి భక్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల స్వంత నిర్ణయాలతో ఆదివాసిచట్టలకు తూట్లు...ఆదివాసీ జెఏసి



కొయ్యూరు ఏప్రిల్ 30మేజర్ న్యూస్:

ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో రెవెన్యూ అధికారుల సొంత పెత్తనం చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు ఆరోపించారు. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతం, భూబదాల యింపు నిషేధచట్టం అమలులో ఉండే కొయ్యూరు మండలం,మర్రివాడ పంచాయతీ,దొడ్డవరం గ్రామంలో గిరిజనేతరుడైన కాపు కులస్తుడు తంటెపురెడ్డి వీర్రాజు గిరిజనురాలైన సాగిన సంధ్యరాణిని పెళ్లి చేసుకుని,ఆమె పేరుతో గ్రామంలో రహదారికి అడ్డంగా ఇల్లు కడుతుంటే గ్రామస్తులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవటంతో పాడేరులో ప్రతి శు క్రవారం జరిగే గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం జరిగింది.గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదు మీద రెవెన్యూ అధికారులు విచారణ జరపకుండా గిరిజననేతరుడైన తంటేపురెడ్డి వీర్రాజు,ఆయన భార్య గిరిజనరాలైన సాగిన సంధ్యరాణికి అనుకూలంగా రెవెన్యూ అధికారులు ఎండార్స్ మెంట్ ఇవ్వడంతో ,వారు భూబదాలయింపు నిషేధ చట్టానికి వ్యతిరేకంగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు.భూబదాలయింపు నిషేధ చట్టంపై అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఎక్కడ పాటించకుండా,కార్యాలయంలో అందుబాటులో లేకుండా ,ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకుండా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు.దొడ్డవరం అక్రమ నిర్మాణంపై విచారణ జరపకపోతే త్వరలోనే మండలం రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని,జిల్లా కలెక్టర్ కు, ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రు లకు పిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# పేటలో కబ్జాల పర్వం దర్జాగా....

- కొనసాగుతున్న చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు.
- అడ్డుకోవడంలో విఫలమవుతున్న అధికార యంత్రాంగం .
- ప్రభుత్వ ఆఫీసుల చెంతే ఆక్రమణల చింత.



నరసన్నపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో చెరువుల ఆక్రమణలు, ప్రభుత్వ స్థలాలలో అనధికార నిర్మాణాల జోరు హెూరు పెరిగింది. పట్టణంలోభూముల విలువ అధికంగా ఉండడంతో ప్రభుత్వ స్థలాలు, చెరువుల కబ్జాపర్వం దర్జాగా కొనసాగుతుంది. నిలువరించవలసిన రెవెన్యూ అధికారులు ఆక్రమణల వైపు దృష్టి సారించకపోవడంతో, అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. విలువైన ప్రభుత్వ స్థలాల కబ్జాలో అధికారులు ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఆక్రమణలపై రెవెన్యూ యంత్రాంగం లోపభూయిష్ట చర్యల వల్ల ఇబ్బుడిముబ్బిడిగా ఆక్రమణల దందా కొనసాగుతుంది. దీనికి తోడు కొంతమంది నేతల ప్రోత్బలం, మేమున్నామనే భరోసాతో ఆక్రమణదారులు కొండంత బలాన్ని ప్రదర్శిస్తున్నారు. అధికారుల సంగతి మేము చూసుకుంటాం మీ నిర్మాణాలు కొనసాగించండి అంటూ మౌఖిక ఆదేశాలతో ఆక్రమణలను ప్రోత్సహిస్తున్నారనే బలమైన వాదన పట్టణ ప్రజలలో ఉంది. అందువల్లే రెవెన్యూ అధికారులు, మేజర్ పంచాయతీ అధికారులు ఆక్రమణలపై సరైన చర్యలు చేపట్టలేకపోతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. తాజాగా శివనగర్ కాలనీ పరిధిలోని జోగిచెరువు గర్భంలో నిర్మాణ పనులు ప్రారంభించడంతో సచివాలయ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ విషయమై నరసన్నపేట ఈవోను సంప్రదించగా సచివాలయ విఆర్ఓ , పనులు నిలుపుదల చేశారని , మరలా పనులు ప్రారంభిస్తే అడ్డుకుంటామని అన్నారు. నరసన్నపేట పట్టణంలోని ఆక్రమణలపై రెవెన్యూ అధికారుల స్పందన పూర్తిగా కొరపడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మారుతి నగర్ ఒకటో ఆ వీధిలో ప్రభుత్వ స్థలములో నిర్మాణాలపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని, నరసన్న చెరువు ప్రాంతంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా నిర్మిస్తున్న భవన సముదాయాలలో కొంతమేర ఆక్రమణలు ఉన్నాయని, ఒకప్పటి ప్రభుత్వం ఉచితముగా మంజూరు చేసిన స్థలము కంటే అధికముగా నిర్మాణాలు చేపడుతున్నా పంచాయితీ, రెవెన్యూ అధికారులు నిలువరించలేకపోతున్నారని స్థానికుల సమాచారం.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆక్రమణలకు గురి కాకుండా దృష్టి సారించి చర్యలు చేపట్టాలని స్థానిక పట్టణ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చందనోత్సవం విశాఖ ప్రజలకు విషాదం



కె జి హెచ్ మార్చురి/ మధురవాడ ఏప్రిల్ 30 బుధవారంసింహాచలం చందనోత్సవం విశాఖ ప్రజలకు విషాదం మిగిల్చిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ దుర్గటనలో 7 గురు మరణించారని మధురవాడ 7 వ వార్డు చంద్రంపాలెంకు చెందినఒకే కుటుంబం కొడుకు, కోడలు కోడలు తల్లీ, కోడలు మేనత్త నలుగురు మరణించిన సంఘటన హృదయ విషాదకరమని మృతుల కుటుంబాలకు సిపిఐ తరుపున ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. దుర్గటనలో మరణించిన వారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టం పరిహారం ఇచ్చి వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మొత్తం దుర్ఘటనపై సమగ్ర విచారణ చేసిఅందుకు కారకులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగిన జాగర్తలు తీసుకోవాలని కోరారు.మరుపిల్ల పైడిరాజు

## జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకంలో గ్రామాల ఎంపిక

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:

దర్జీ అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ద్వారా అనకాపల్లి జిల్లాలో ఆరు మండలాలు 10 గ్రామాలు గుర్తించబడినవని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పథకం అమలుపై డి ఆర్ ఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు మాట్లాడుతూ గిరిజనుల యొక్క సామాజిక ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం, 17 శాఖల నందు గల అంతరాలను గుర్తించి ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాలను సంతృప్తి స్థాయిలో కల్పించడం, గిరిజనులను సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈరోజు జిల్లా స్థాయి కమిటీ మరియు మండల స్థాయి కమిటీలు జిల్లా కలెక్టర్ గారి ద్వారా ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. ఈ పథకమునందు జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గాను మిగిలిన 17 శాఖల అధికారులు మెంబర్లు గాను ఉంటారని, మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారి చైర్మన్ గాను మరియు ఇతర మండల స్థాయి అధికారులు మెంబర్లుగా ఉంటారని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గ్రామాల యొక్క అవసరాలను (రోడ్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు, విద్యుదీకరణ, సోలార్ విద్యుత్,



అంగన్వాడి కేంద్రాలు , హాస్టల్స్ నిర్మాణం మొదలైనవి) మరియు గిరిజనుల యొక్క వ్యక్తిగత అవసరాలను (ఆధార్ , ఆయుష్మాన్ నమోదు, ఎల్పిజి సిలిండర్ సదుపాయం, వ్యక్తిగత గృహాలు మొదలైనవి) గుర్తించి వాటిపై నివేదిక తయారుచేసి తగిన అనుమతులు తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ పథకం క్రింద నాతవరం మండలంలో సరుగుడు, రావికమతం మండలంలో చీమలపాడు, కొట్నాబిల్లి, మాడుగుల మండలంలో శంకరం, తాటిపర్తి, చీడికాడ మండలంలో కోనాం, దేవరాపల్లి మండలంలో వాలబు, సమ్మెట, చింతలపూడి, నక్కపల్లి మండలంలో చీడిక గ్రామాలను గుర్తించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగ శిరీష,డుమా పీడీ పూర్ణిమ దేవి, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారి శచిదేవి, ఐసిడిఎస్ పిడి అనంతలక్ష్మి, బీసీ వెల్ఫేర్ డిడి రాజేశ్వరి, డి ఎల్ డి ఓ మంజులవాని, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, నీటిపారుదల, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలీసెట్-2025 పరీక్ష



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:నేడు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పాలీసెట్ పరీక్షకు 9049 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 8512 (94% ) మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో బాలురు 4974 (95.3%) మరియు బాలికలు 3538 (92.5%) హాజరయ్యారు. అనకాపల్లిలో ఏర్పాటు చేసిన 14 సెంటర్లలో మొత్తం 6216 (94.33%) మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 3602 (95.6%) బాలురు , మరియు 2614 (92.7%) మంది బాలికలు ఉన్నారు. నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన 09 సెంటర్లలో మొత్తం 2296 (93.3%) మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 1372 (94.4%) మంది బాలురు, 924 (91.8%) మంది బాలికలు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా జరిగిన పాలీసెట్ పరీక్షకు హాజరయ్యేందుకు ఉదయము నుంచే విద్యార్థులు పరీక్షా సెంటర్లవద్ద బారులుతీరారని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు మరియు ప్రథమ చికిత్స కిట్ లను అన్ని సెంటర్లలో ఏర్పాటు చేయడము జరిగిందని. జిల్లావ్యాప్తంగా 23 సెంటర్లలో పాలీసెట్- 2025 పరీక్ష ప్రశాంతముగా ముగిసిందని పాలీసెట్ 2025 జిల్లా సమన్వయకర్త ఐ.వి.ఎస్.ఎస్. శ్రీనివాసరావు తెలిపారు.

# మీ సేవలు చిరస్మరణీయం.

- జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్.

ఎస్సై షేక్ రవీద్ భాషకి ఘన వీడ్కోలు.

అనకాపల్లి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: జిల్లాలోని ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్‌లో అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న షేక్ రవీద్ భాష పదవీ విరమణ పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తరఫున బుధవారం ఘన సన్మానం నిర్వహించబడింది. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సహచరులు పాల్గొని ఆయన చేసిన విశేష సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మాట్లాడుతూ “38 సంవత్సరాల సుదీర్ఘ పోలీస్ సేవలో “షేక్ రవీద్ భాష చూపిన అంకితభావం, నిబద్ధత, పట్టుదల పోలీసు శాఖకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజలకు సేవ చేయడంలో మీరు చూపిన తపన ప్రతి పోలీసు సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. పదవీ విరమణ అనంతరం మీరు ఆరోగ్యంగా, కుటుంబంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నామన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం” అని తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎస్సై షేక్ రవీద్ భాష మాట్లాడుతూ“ఇంత ఘనంగా వీడ్కోలు పలకడం, సేవలను గుర్తించి సత్కరించడం ఎంతో




ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఈ సంఘటన నా జీవితంలో మరపురాని ఘట్టంగా నిలిచిపోతుంది,” అని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఏ.రామ కుమార్, సీఐలు లక్ష్మణమూర్తి, బెండి వెంకట్రావు, లక్ష్మీ, ఎస్సైలు వెంకన్న, సురేష్ బాబు, విశ్వనాథం, శేషగిరిరావు, పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఎస్సై కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకవర్గం,అధికారులు.



పాయకరావుపేట ఏప్రిల్ 30 మేజర్ న్యూస్.

మండలంలోని పాల్తేరు గ్రామంలో చిన్నపాటి వర్షానికి రోడ్లు జలమయమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామంలోని 4 వార్డులో కోలా వారి వీధిలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం మునిగి పోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి సమస్య ఉన్న ప్పటికీ పంచాయితీ పాలకవర్గం కానీ, అధికారులు కానీ పట్టిం చుకో వడంలేదని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. వర్షం కురిసినప్పుడల్లా రోడ్డు మునిగిపోయి, రోడ్డు ఎక్కడుందో తెలియక ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజలు చెప్తున్నారు. కురిసిన వర్షంతో పాటు, కాలవల్లో ఉన్న మురికి నీరంతా రోడ్డు పైకి వచ్చి తీవ్ర దుర్వాసన వస్తున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం, అధికారులు చర్య తీసుకుని వర్షం నీరు రోడ్డుపై నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# "వేసవి కాలము కావడంతో త్రాగునీటిపై దృష్టి సారించిన సర్పంచ్ సుజాత



గొలుగొండ ఏప్రిల్ 30మేజర్ న్యూస్

,గొలుగొండ మండలం లో ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో మొత్తం ఏడు వాటర్ ట్యాంక్స్ ఉన్నాయని ఇందులో మూడు వాటర్ ట్యాంక్స్ లింగంపేట నుంచి వచ్చే వాటర్ స్కీమ్ ద్వారా పనిచేస్తున్నాయని అవి తరచూ రిపేర్ అవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దానికి ప్రత్యామ్నాయంగా మిగిలిన నాలుగు ట్యాంక్స్ స్థానికంగా ఉన్న బోర్ వెల్స్ ద్వారా పనిచేస్తున్నాయని వాటిలో ఏమైనా సమస్యలుంటే వెంటనే రిపేర్ చేయిస్తున్నామని అవసరమైతే కొత్త మోటార్స్ వేయిపిస్తున్నామని అలాగే గతంలో జే జే యం ద్వారా పైప్ లైన్స్ ట్యాప్స్ బిగించారని కానీ వాటికి కనెక్షన్స్ ఇవ్వలేదని వాటిని కూడా ఆర్.డబ్ల్యు ఎస్. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి పరిష్కరిస్తామని గ్రామ సర్పంచ్ శ్రీమతి లోచల సుజాత తెలియపరిచారు

# పద్మ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాఖ పట్నం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: వివిధ రంగాల్లో ప్రత్యేక కృషి, విశేష సేవలు అందించిన విశిష్ట ప్రతిభావంతులు నుంచి కేంద్ర ప్రభుత్వం అందించే పద్మ ప్రతిష్టాత్మక అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని యువజన సర్వీసులు శాఖ సీఈఓ సత్య పద్మ ప్రకటనలో తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడికల్, ఆర్ట్, విశాఖ పట్నం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: వివిధ రంగాల్లో ప్రత్యేక కృషి, విశేష సేవలు అందించిన విశిష్ట ప్రతిభావంతులు నుంచి కేంద్ర ప్రభుత్వం అందించే పద్మ ప్రతిష్టాత్మక అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరేందిరా ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు బుధవారం యువజన సర్వీసులు శాఖ సీఈఓ సత్య పద్మ ప్రకటన విడుదల చేశారు . సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడికల్,పబ్లిక్ ఎఫైర్స్, సోషల్ వర్క్, లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్, సివిల్ సర్వీసెస్, స్పోర్ట్స్, వంటి రంగాల్లో అత్యున్నత కృషి అందించాల్సి ఉందని వెల్లడిరచారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో ఆయా రంగాల్లో చేసిన సేవలను ఆధారిత డాక్యుమెంటేషన్‌తో పొందు పరుస్తూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవార్డ్స్. జీఓవీ. ఇన్ వెబ్‌సైట్ ద్వారా జూన్ 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకుని అదే కాపీలను జెరాక్స్ ఓ సెట్‌తో పాటు సాఫ్ట్ కాపీని కూడా మహారాణి పేటలోని సెట్విస్ సీఈఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## సమ్మంగిపాలెం గ్రామంలో పౌర హక్కుల అవగాహన సదస్సు



పరవాడ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్

మండలంలో గల ముత్యాలమ్మపాలెం శివారు సమ్మంగిపాలెం గ్రామంలో చట్టాలు పౌర హక్కులపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరవాడ బాలికల ఎస్సీ వసతి గృహం వార్డెన్ పి సుజాత, వీఆర్వో అప్పారావు హాజరై పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డెన్ సుజాత మాట్లాడుతూ పౌర హక్కుల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు గుర్చి, రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన రిజర్వేషన్లు గురించి వచ్చే అవకాశాలు వివరించారు. వీఆర్వో అప్పారావు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కలిసి ఉంటేనే పౌర హక్కులను సమానంగా అందరూ అనుభవిస్తారని అన్నారు. దళిత నాయకులు కణితి చినసోమేశ్వరరావు మాట్లాడుతూసమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతొక్కరూ కృషిచేయాలన్నారు. దళితులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోటి వారు సహకరించాలన్నారు. అన్ని గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకొని ప్రజల్లో చైతన్యం తేవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ముత్యాలమ్మ, వీఆర్ఏలు శివలంక అర్జున్ రావు, సమ్మంగి లోవరాజు, ఈరుగుల రవి, సమ్మంగి లక్ష్మి, సమ్మంగి అప్పలనరసమ్మ, గాదం దేముడు, అంగన్వాడి ఆశ. వెంకటలక్ష్మి, వాడమొదల గాంధీ కణితి పరదేశి , తదితరులు పాల్గొన్నారు

# పరవాడ తెదేపా గ్రామ కమిటీ కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడుగా చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శిగా శ్రీను



పరవాడ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:స్థానిక తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వారి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శిగా శ్రీను ఎంపికయ్యారు. మంగళవారం రాత్రి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇంచార్జి గండి బాబ్జీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం పరవాడ తెదేపా గ్రామ కమిటీ కార్యవర్గం ఎన్నికను నిర్వహించామన్నారు. తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడుగా గ్రామానికి చెందిన వర్రి చంద్రశేఖర్ ను,ప్రధాన కార్యదర్శిగా అనిమిరెడ్డి శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని తెలిపారు.గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుగా పోతల మాధవరావు,గ్రామ కార్యనిర్వాహక కార్యదర్శులుగా అల్లంపల్లి శివ,పయిల రమణ,గుడే రాజు,గ్రామ పార్టీ కార్యదర్శులుగా కెవిన్ విబి గణేశ్వరరావు,గండి రాఘవ!పయిల సత్తిబాబు,గ్రామ పార్టీ కోశాధికారులుగా పయిల సత్యనారాయణ,పోతల గోపి,పయిల నర్సింగరావు,కార్యవర్గ సభ్యులుగా చవ్వాకుల గణేష్,గండి అప్పారావు,బండారు నానాజీ,రొంగలి ప్రసాద్,బడబర్ల రమణ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గ్రామ తెదేపా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల పాటు కార్యవర్గ సభ్యులు గ్రామంలో తెదేపా బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేసారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ తెదేపా కార్యవర్గాన్ని సన్యాసిరావు మాస్టారుతో పాటు మండల తెలుగు యువత అధ్యక్షుడు పైల చిన అక్కునాయుడు,మండల కార్య నిర్వాహక కార్యదర్శి పైల బుజ్జి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు పైల కృష్ణ, గండి మహేష్, తేలు చలపతిరావు, పైల వెంకట సీతారాం,బండారు రవికుమార్,పెదిశెట్టి రామారావు,చుక్క మరళి, పోతల బుజ్జి, గణపర్తి ఈశ్వరరావు,గుడే శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



పోలాకి ఏప్రిల్ 30 మేజర్ న్యూస్:

మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి మండలంలోని రాజారాంపురం గ్రామంలో మత్స్యకారుల సేవ పథకాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. నరసన్నపేట నియోజకవర్గంలో 1371 మందికి మత్స్యకారులకు మత్స్యకార భరోసాను అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో భృతికింద రూ.20 వేలు మత్స్యకారులకు అందజేశామని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో చంద్రన్న బీమాను, సబ్సిడీలను రద్దుచేసి మత్స్యకారులకు ద్రోహం చేశారని మండిపడ్డారు. మత్స్యకారుల సేవలో మంచి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. వేట నిషేధ కాల భృతిని రూ.10000 నుంచి రూ.20000కి పెంచుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచే దిశగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ , ఎంపీడీవో ,మత్స్యకార శాఖ అధికారులు కూటమి నాయకులు,కార్యకర్తలు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు.



పలాస,ఏప్రిల్ 30,మేజర్ న్యూస్.

పలాస మండలం చిన్ననీలావతి గ్రామానికి చెందిన సొర్ర గణపతి,సొర్ర కంభయ్యలకు బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులు చిన్ననీలావతి ,కొబ్బరిచెట్లూరు రైల్వేగేట్ మధ్యలో ఉపాధిపనులు చేస్తుండగా అల్పాహారం కోసం జాతీయరహదారిపై కి వచ్చి తిరిగి వెళుతుండగా పలాస నుంచి ఇచ్చాపురం వైపు వెళుతున్న లారీ వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో గణపతి, కంభయ్యలకు తీవ్రగాయాలయ్యాయి.ఘటన జరిగిన వెంటనే 108 వాహనంలో పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ వారు ప్రథమ చికిత్స అందించి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆయిల్ మిల్లులో దొంగతనం చేసిన వ్యక్తి అరెస్టు



నర్సీపట్నం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: నర్సీపట్నం పట్టణ పరిధిలో గల ఇందిరా మార్కెట్లో తేదీ న రాత్రి అబిడ్స్ సెంటర్ లో ఉన్న శ్రీ లక్ష్మీ బాలాజీ ఆయిల్ మిల్ షాప్ 21 లో 4 ఆయిల్ టిన్ లు దొంగతనం జరిగిన దానిపై చుక్కల వెంకట రమణ ఇచ్చిన ఫిర్యాదు పై నర్సీపట్నం పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి దొంగతనం చేసిన ముద్దయి నందా సాయి రామ్ బొంతు వీధి, నర్సీపట్నం చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 4 ఆయిల్ టిన్ లు రికవరీ చేసి, నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్ పంపించామని నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

# ఉత్సాహంగా వేసవి శిక్షణ తరగతులు:



తెర్లాం ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్ )స్థానిక గ్రంథాలయంలో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా తరగతులను మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధరావు పరిశీలించారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా గ్రంథాల అధికారి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షలను పరిశీలించిన విద్యాశాఖ అధికారి జె .త్రినాధరావు పిల్లల్లో గల నైపుణ్యతను గ్రహించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా తెర్లా%శీ% అంగన్వాడి కేంద్రం-5 కార్యకర్త వై శ్రీదేవి పిల్లల శ్రద్ధను చూసి రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయడం విజ్ఞానం పెంపొందించుకోవడం పట్ల ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పిల్లలకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు.

# శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ కు పటిష్ట బందోబస్తు

### పోలీసు అధికారులుకు, దేవాదాయ,ఆలయ కమిటీ సబ్యులకు దిశా నిర్దేశాలు

### పార్వతీపురం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి,

పార్వతీపురం, సాలూరు, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :

అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని భక్తులకు సురక్షితమైన, సులభమైన దర్శనం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలి.సిరిమానుఅమ్మవారి ఘటాలు తిరిగే ప్రతీ ప్రాంతాలని క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు,సలహాలిచ్చిన జిల్లా ఎస్పీ భక్తుల యొక్క వ్యక్తిగత భద్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని ప్రదేశాలలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలి.డ్రోన్ నిఘా నీడలో అమ్మవారి పండగ పరిపూర్ణంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పరిశీలిస్తుండాలి.పురాతన భవంతులు, శిధిలావస్థలో ఉన్న భవంతులు గుర్తించి ముందస్తుగా తగు హెచ్చరికలు జారీచేస్తూ, భద్రత ప్రమాణల దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని అధికారులకి ఆదేశాలు జారీచేసి జిల్లా ఎస్పీ పార్వతీపురం మన్యం జిల్లా , సాలూరు పట్టణం లో మే 18,19,20 వ తేదీలలో అంగరంగ వైబవంగా జరగబోయే శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ సందర్బంగా పటిష్ట బందోబస్ట్ ఏర్పాట్లు నిమిత్తం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, సాలూరు పట్టణంలో వెలిసిన శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించారు. పోలీసు అధికారులుతో, దేవాదాయ,ఆలయ కమిటీ సబ్యులతో జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, సమవేశమయ్యి నిర్వహించాల్సిన విధి నిర్వహణ,తీసుకోవాల్సిన భద్రత చర్యలపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. శ్యామలాంబ అమ్మవారి పండగ సందర్బంగా, పండగను తిలకించేందుకు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుండి ఎక్కువగా ప్రజలు, భక్తులు గ్రామానికి వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేకంగా వారి రాకపోకలకు, భద్రతకు ఎటువంటి అవాంతరం లేకుండా చర్యలు చేపట్టాలని, ఆలయల ప్రాంగణం,క్యులైన్ లో భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ముఖ్యంగా తోపులాటకు తావు లేకుండా ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా, భక్తుల యొక్క వ్యక్తిగత భద్రతకు గట్టి భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. అదే విధంగా ఆలయం లోపల, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు మరియు చుట్టుపక్కల ప్రదేశాలలో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలని, పండగ రోజుల్లో పట్టణం



అంతటా డ్రోన్ పోలిసింగ్ నిర్వహించాలని, ఘటాలు, సిరిమాను తిరిగే ప్రదేశాలు, రద్దీగా వుండే ప్రదేశాలలో కూడా సిసి కెమరాలను ఏర్పాటు చేయలన్నారు. అలయప్రాంగనంలో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి, సిసి కెమారాలను వాటికీ అనుసంధానం చేసి వాటిని ఎల్లప్పుడూ పరిశీలిస్తుండాలన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక క్రైం బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు సూచనలు చేసేందుకు అన్ని ముఖ్య కూడళ్ళలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్ ను కూడా ఏర్పాటు చేయాలని తెలియజేసారు. వాహనాల పార్కింగ్, దారి మళ్లింపు ఉన్న ప్రతి చోటా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ఎంట్రీ %ఙ% ఎగ్జిట్ గేటుల వద్ద భక్తులకు సమాచారం పూర్తిగా తెలిసేలా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలనీ, సిరిమాను తిరిగే మార్గంలో ఎక్కువ మంది ప్రజలు రాకుండా చూసేందుకు ఏరియా క్లియరెన్సు పార్టీలను, రోప్ పార్టీలను ఏర్పాటు చేయాలని, సిరిమాను తిరిగే ప్రదేశాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ యంత్రాంగం, దేవాదాయ శాఖ ప్రోటోకాల్ సిబ్బంది, మున్సిపల్ తదితర సంబంధిత శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు.అనంతరం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి అధికారులతో కలిసి సిరిమానుఅమ్మవారి ఘటాలు తిరిగే ప్రతీ ప్రాంతాలని క్షుణ్ణంగా పరిశీలించి ఆయా ప్రాంతాలలో పురాతన భవంతులు, శిధిలావస్థలో ఉన్న భవంతులు గుర్తించి ముందస్తుగా తగు హెచ్చరికలు జారీచేస్తూ, భద్రత ప్రమాణల దృష్ట్యా జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు,సలహాలిచ్చారు. సమావేశంలో పాలకొండ డిఎస్పీ రాంబాబు , సాలూరు పట్టణ సిఐ అప్పలనాయుడు, సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ, పాచిపెంట ఎస్సై వెంకట సురేష్, మక్కువ ఎస్సై వెంకట రమణ దేవాదాయ,ఆలయ కమిటీ సబ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ఎర్రకంచమ్మ అమ్మవారి మొదటి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మున్సిపాలిటీలో గల జగన్నాధపురం గ్రామ ఆరాధ్య దైవం శ్రీ ఎర్ర కంచమ్మ అమ్మవారు మొదటి పూజలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం జగన్నాధపురం పురవీధుల్లో అమ్మవారి ఘటాలు, పాల జంగిడి అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే అమ్మవారి పాల జంగిడి మోసుకెళ్లి ఆలయం వద్ద సమర్పించారు. పూజలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి జాతరను ఎటువంటి గొడవలు జరగకుండా అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన సూచించారు. ఆలయం వద్ద తోపులాట జరగకుండా కట్టు దిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు నిర్వహించిన కోలాటం లో ఆయన పాల్గొని ప్రత్యేక ఆకర్షితులుగా నిలిచారు.

# ఆర్ఇసిఎస్ కు మంచిరోజులు తీసుకువస్తున్న ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి ,ఏప్రిల్ 30 ,మేజర్ న్యూస్ :

ఆర్ఇ ఎస్ఎస్ కు మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మంచి రోజులు తీసుకొస్తున్నారని కసింకోట మండలం జనసేన పార్టీ నాయకులు ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కశింకోట ఆర్ ఇ సి ఎస్ పర్మినెంట్ ఉద్యోగస్తులు చాలా కాలంగా పిఆర్సి అమలు చేయకుండా ఉందని దీనిపై మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ , విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ.. శ్రీ విజయానంద గారికి, ఏపీ డి పీడీసీఎల్ సిఎండి తో ప్రత్యేకంగా చర్చించి 113 పర్మినెంట్ ఉద్యోగుల కు పిఆర్సి అమలు చేయించారని తెలిపారు. ఈనెల జీతంతోనే ఈ పిఆర్సి అమల్లోకి వచ్చిందని అన్నారు.2022 పి ఆర్ సి ఏరియర్స్ మూడు నాలుగు వాయిదాలలో చెల్లిస్తారని తెలిపారు. అదేవిధంగా ఆర్ ఇ సి ఎస్ లో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న 350 మంది ఉద్యోగులకు జీతభత్యాలలో అనేక తేడాలు ఉన్నాయని. అప్పటి ప్రభుత్వంలో కొంతమంది పెద్దలకు ఇష్టమైతే 40 వేలు జీతం గాను మిగతా వారికి 15000 జీతం గాను ఇస్తున్నారని ఒకే విధంగా పని చేస్తున్న అందరికీ జీతభత్యాలలో తేడా లేకుండా అందరికీ ఒకే పద్ధతిలో ఉండే విధంగా చర్యలుతీసుకుంటామని తెలిపారు. ఈ విషయంలో తప్పు చేసిన అధికారులను కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారుఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గత ఆరు నెలల కాలంలో జీతభత్యాలు లేక ఇబ్బంది పడుతుంటే ఈ విషయమును ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి రెండు నెలల జీతం ను ఎమ్మెల్యే కొణతాల ఇప్పించారని అన్నారు బ్యాలెన్స్ ఉన్న నాలుగు నెలల జీతం కూడా తొందరలోనే వచ్చే విధంగా ఎమ్మెల్యే కొణతాల చూస్తున్నారని తెలిపారు. ఆర్ ఇ సి ఎస్ మనుగడకు ఎమ్మెల్యే కొణతాల చేస్తున్న కృషికి తామంతా అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

## ఓమ్ని హాస్పిటల్స్ లో సయాన్ క్యాన్సర్ క్లినిక్స్ అత్యాధునిక పిల్లల క్యాన్సర్ విభాగం ప్రారంభం



విశాఖపట్నం :భారతదేశంలో ప్రముఖ క్యాన్సర్ కేర్ నెట్వర్క్ అయిన సయాన్ క్యాన్సర్ క్లినిక్స్ , ప్రముఖ మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య సంస్థ అయిన ఓమ్ని హాస్పిటల్స్, విశాఖపట్నంలో అత్యాధునిక పిల్లల క్యాన్సర్ విభాగాన్ని ప్రారంభించాయి.ఈ విభాగం ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు సేవలు అందిస్తుందని ఓమ్ని హాస్పిటల్స్ హెడ్ ఆఫ్ పీడియాట్రిక్స్ డాక్టర్ కె. రాధాకృష్ణ, సయాన్ క్యాన్సర్ క్లినిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ శశి సుంకర్తెలిపారు. ఇది ప్రత్యేకంగా పిల్లలు టీనేజ్(యుక్త) వయసు పిల్లల కోసం అత్యాధునిక ఆధునిక, క్యాన్సర్ చికిత్సను అందించేందుకు ఏర్పాటు చేయబడిందన్నారు.ఈ సేవలు ప్రారంబించటంతో, ఓమ్ని హాస్పిటల్స్ ఇప్పుడు అన్ని ప్రధాన పిల్లల ఆరోగ్య సేవలను ఒకే చోట అందిస్తూ, చిన్నపిల్లలకు వారి కుటుంబాలకు పూర్తి స్థాయి చికిత్సను అందించగలిగే స్థాయికి చేరుకుందన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ప్రత్యేకించి పిల్లల కోసం రూపొందించిన మల్టీ–డిసిప్లినరీ క్యాన్సర్ చికిత్స కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. పిల్లల క్యాన్సర్ వైద్యులు, పిల్లలకు అనుకూలమైన చికిత్స విధానాలు, మానసిక మద్దతు, పోషకాహార సేవలు అన్నీ ఒకే చోట అందుబాటులో ఉన్నాయన్నారు. ఒకే చోట అన్ని పిల్లల ఆరోగ్య క్రిటికల్ కేర్ నుంచి క్యాన్సర్ చికిత్స వరకు పిల్లల కోసం అవసరమైన అన్ని సేవలు ఇప్పుడు ఓమ్నిలో అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్ చికిత్సతో పాటు మానసిక ఆరోగ్యం, పోషకాహారం, జన్యు సలహా, తల్లిదండ్రులకు మద్దతు వంటి సేవలను సమగ్రంగా అందించడం జరుగుతుందన్నారు. ఇవి సాధారణంగా పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని ప్రస్తుతం విశాఖలో కూడా అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. సయాన్ కాన్సర్ క్లినిక్స్ ప్రతినిధులు డాక్టర్ భారతీదేవి, డాక్టర్ రాఘవేంద్ర నాయక్, డాక్టర్ వెంకట సుష్మ, డాక్టర్ గౌరి నాయుడు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, సుభాష్, ఓమ్ని ఆర్కే వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో "కథ కవిత పాట రచనా అవగాహన సదస్సు.



గుమ్మలక్ష్మీ పురం, ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్). గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులుపాటు కథ కవిత పాట రచన అవగాహన పై అంతర్జాల అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ వరం తెలిపారు. ఈ మేరకు ఏప్రిల్ 30, మే 1 తేదీలలో తెలుగు శాఖ అధ్యక్షులు రామయ్య ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. టి. శ్రీ వరం గారి అధ్యక్షులుగా 'కథ కవిత పాట రచన అవగాహన' అనే కార్యక్రమం వెబినార్ లో జరుగుతుందన్నారు. అంతర్జాతీయ జాతీయ రాష్ట్ర స్థాయి కవులు గొప్ప ఉపన్యాసాకులు ఆన్లైన్ లో హాజరై ఉపన్యసిస్తారన్నారు. ఈ మేరకు ఆన్లైన్లో విద్యార్థులు, సాహితీ కారులు, సాహిత్యభిలాషులు హాజరైవుహారని ఆమె తెలిపారు.

## మే ఒకటి నుంచి మారనున్న రైల్వే రూల్స్!

### వెయిట్ లిస్ట్ టికెట్ తో ప్రయాణిస్తే ఫైన్

విశాఖ పట్నం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్:

మే 1 నుంచి రైల్వే టికెట్ నిబంధనలను భారతీయ రైల్వే కఠినతరం చేయబోతుంది. వెయిటింగ్ లిస్ట్ టికెట్ ఉన్న ప్రయాణికులు స్లీపర్, ఏసీ కోచ్లలోప్రయాణించేందుకు అనుమతించరు. వెయిటింగ్ టికెట్ ఉన్న ప్రయాణికుడు ఆయా కోచ్లలో ఇతరుల సీట్లలో కూర్చొని ఉంటే జరిమానా విధిస్తారు. కన్ఫర్మ్ టికెట్లు ఉన్న ప్రయాణికులకు మెరుగైన ప్రయాణాన్ని కలిగించేందుకు ఈ రూల్సు అందుబాటులోకితీసుకొచ్చినట్లు రైల్వే అధికారులు తెలిపారు